


## కేసిఆర్‌ను కలిసేందుకు ఎర్రవల్లికి పాదయాత్ర



**ఝరాసంగం, జనవరి 27, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును కలుసుకునేందుకు మండల పరిధిలోని మేదపల్లి తాజీ మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ సోమవారం ఎర్రవెల్లికి పాదయాత్రగా బయలు దేరారు. మండల కేంద్రమైన ఝరాసంగంలోని కేతకి సంగమేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లతో కలిసిపూజాలు నిర్వహించి పాదయాత్రగా పయనమయ్యారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, కేతకి ఆలయ మాజీ చైర్మన్ నరసింహాగౌడ్, ఎంపి నాగేష్ బాబా పాల్గొని పాదయాత్రకు వీడ్కోలు పలికారు.

## కుడిన కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలి

**నంగునూర్,జనవరి 27, ప్రభాతవార్త :** రంగనాయకసాగర్ రిజర్వాయర్ నుంచి కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని కోరుతూ మండల పరిధిలోని అక్కన్నపల్లి రైతులు సోమవారం ఇరిగేషన్ శాఖ ఈఈ గోపాలకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మరి కొద్ది రోజుల్లో నీటిని విడుదల చేయకపోతే తమ పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి వస్తుందన్నారు. అధికారులు స్పందించి వెంటనే కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని రైతులు కోరారు. ఈ విషయమై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు స్పందించారు. వెంటనే ఇరిగేషన్ అధికారులకు ఫోన్ ద్వారా తమ పరిస్థితిని తెలియజేశారన్నారు. ఇరిగేషన్ అధికారులు ఫిబ్రవరి మొదటి వారంలో నీటిని విడుదల చేస్తామని చెప్పారన్నారు. తమ పంట పొలాలు ఎండిపోకముందే అధికారులు స్పందించి పంట పొలాలు కాపాడాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అయిల్ ఫామ్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, రైతులు నాగేందర్, సుధాకర్, శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, నారాయణరెడ్డి, వెంకటేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఖాజిపల్లి పాఠశాల

**ఆధునిక సౌకర్యాలు ఆధునాతన భవనం**

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్‌చెరు,జనవరి 27,ప్రభాతవార్త:** కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా కాజిపల్లి గ్రామంలో నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిలుస్తుందని.. గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదివే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండలం ఖాజిపల్లి గ్రామంలో కెమ్ టెక్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సౌజన్యంతో కోటి తొమ్మిది లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యాధునిక వసతులతో పాఠశాల నిర్మించడం పట్ల పరిశ్రమ యాజమాన్యాన్ని అభినందించారు. పరిశ్రమల యాజమాన్యాలు తమ పరిశ్రమల గ్రామాల పరిధిలో సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలని కోరారు. గ్రామంలోని ప్రతి విద్యార్థి నూతనంగా నిర్మించిన పాఠశాలలో విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులు గ్రామ ప్రముఖులు బాధ్యతతో కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ లు సత్యనారాయణ, నరసింహ, మాజీ ఎంపిటిసి భార్గవ్, పరిశ్రమ ఎండి గుల్లపల్లి గోపికృష్ణ, సంస్థ హెచ్‌ఆర్ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి మధుసుధన్‌రెడ్డి గ్రామ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన విద్యుత్ ఏఈ

**మనోహరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త:** ఓ ప్రైవేట్ పరిశ్రమకు విద్యుత్ సర్వీస్‌ను ఇవ్వడానికి విద్యుత్ శాఖ ఏఈ 30 వేల రూపాయల లంచం డిమాండ్ చేయడంతో 10 వేల రూపాయలు ఇచ్చిన తరఉవాత 20 వేల రూపాయలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాం డెడ్‌గా పట్టుకున్న సంఘటన పారిశ్రామిక ప్రాంతమైన మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో జరిగింది. జిల్లా ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొండాపూర్ పారిశ్రామిక ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఓ ప్రైవేట్ పరిశ్రమకు 63 కేవీ త్రీ ఫేజ్ లైన్ అవసరం కావడంతో విద్యుత్ సర్వీస్ గురించి ఏఈ కృష్ణను యజమాని కలిసినట్లు తెలిపారు. దీంతో ఏఈ కృష్ణ కనెక్షన్‌కు 30 వేల రూపాయల లంచం డిమాండ్ చసినట్లు తెలిపారు. కాగా ఈ నెల 17న 10 వేల రూపాయలు ఇవ్వగా, మరో 20 వేల రూపాయలను ఈ రోజు విద్యుత్ శాఖ కార్యాయలంలో ఇస్తున్నట్లు సమాచారం వచ్చినట్లు తెలిపారు. దీంతో విద్యుత్ కార్యాలయం వద్ద నిఘా ఉంచి మిగతా డబ్బు 20 వేల రూపాయలు ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ రెడ్డి, ఇన్స్‌పెక్టర్ రమేష్‌తో కలిసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలిపారు. ఏఈ కృష్ణను ఏసీబీ కోర్టుకు తరలిస్తున్నట్లు ఆయన తెలిఎపారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ సుదర్శన్‌రెడ్డి మాట్లాడఉతూ ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన విద్యుత్ ఏఈ కృష్ణ

## అక్బర్‌పేట జాతీయ రహదారిపై రైతుల ఆందోళన

**కూడవెల్లి వాగులోకి మల్లన్నసాగర్ నీటిని విడుదల చేయాలి**

**దుబ్బాక(అక్బర్‌పేట-భూంపల్లి), జనవరి 27, ప్రభాతవార్త:** కూడవెల్లి వాగులోకి మల్లన్నసాగర్ నుంచి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని అక్బర్‌పేట జాతీయ రహదారిపై రైతులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వరి నాట్లు వేసిన రైతులకు సాగునీరు అందడం లేదన్నారు.యాసంగి సీజన్ ప్రారంభం కావడంతో కూడవెల్లి వాగు పరివాహక ప్రాంతాల్లోని రైతులు వరి నాట్లు వేసిన తరుణంలో వాగులో నీరు లేక వరి నాట్లు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. నాటు వేసిన పొలాలకు నీరు అందకపోవడంతో ఆందోళన చెందుతున్నామని తెలిపారు. మల్లన్నసాగర్‌లో 25 టిఎంసిల నీరు ఉన్న కూడవెల్లి వాగులోకి నీటిని ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రైతుల ఇబ్బందులను అర్థం చేసుకొని వెంటనే మల్లన్నసాగర్ నుంచి కూడవెల్లి వాగులోకి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న పోలీసులు ఆందోళన కారులను శాంతింప చేయడంతో కూడవెల్లి వాగులోకి నీటిని విడుదల చేయాలని కోరుతూ తహాశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

## ప్రోటోకాల్‌ను ఉల్లంఘిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట నియోజకవర్గంలో ఎలాంటి రాజ్యాంగ పదవులు లేని కాంగ్రెస్ నాయకులు ప్రోటోకాల్‌ను ఉల్లంఘిస్తూ అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటున్నారని బిఆర్ఎస్ సీనియర్ నాయకలు గుండు భూపేష్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డిలతో కలిసి ప్రోటో కాల్ ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నంగునూర్ మండలం నాగరాజుపల్లిలో నిర్వహించిన ప్రజాపాలన అధికారిక పథకాల ప్రారంభోత్సవంలో మండల ప్రత్యేక అధికారి డిపివో,తహాశీల్దార్ ఎలాంటగి రాజ్యాంగ పదవులు లేని కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజల హరికృష్ణ ఇతర పార్టీ నాయకులను వేదిక పైకి పిలిచి సంక్షేమ పథకాల మంజూరు పత్రాల ఎలా ఇప్పిస్తారని ప్రశ్నించారు.

# జాడిమల్కాపూర్‌కు చేరుకున్న పాత పంటల జాతర

## జాతరను స్వాగతం పలికిన గ్రామ రైతులు

**జహీరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** డిడిఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 25వ పాత పంటల జాతర సోమవారం నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని జాడిమల్కాపూర్ గ్రామానికి చేరుకుంది. పాత పంటల విత్తనాలతో అందంగా అలంకరించిన ఎడ్ల బండ్లకు గ్రామ రైతులు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా స్వాగతం పలికారు. డిడిఎస్ సంఘాల ఆధ్వర్యంలో కోలాటలు ఆడుతూ జానపద గేయాలు ఆలపిస్తూ ఎడ్ల బండ్లను గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా డిడిఎస్ బాధ్యులు వినయ్‌కుమార్, డిడిఎస్-కెవికె ఉద్యాన శాస్త్రవేత్త శైలజ గోగులు మాట్లాడుతూ పాత పంటల్లో పోషక విలువలు అధికంగా ఉంటాయని, అందుకు పాత పంటల ఆహారంతో ఆరోగ్యం అందుబాటులో ఉంటుందని, అందుకు ప్రతి రైతు తమకు గల వ్యవసాయ భూమిలో కొంతలో అయినా పాత పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. రసాయన ఎరువులతో పండించిన పంటల ఆహారంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని, పాత పంటలైన సజ్జలు,జొన్నలు, కొర్రలు, తైదలు, సామలు, తొగరి పంటల ఆహారంతో ఆరోగ్యం బాగుంటుందన్నారు. ప్రతి రైతు మట్టి పరీక్షలు చేయించుకోవాలని, పరీక్షల ఫలితాలకు అనుగుణంగా పంటలను సాగు చేసుకుంటే ఆర్థికంగా అభివృద్ధి



జాడిమల్కాపూర్‌లో పాత పంటల జాతరను స్వాగతం పలుకుతున్న గ్రామ రైతులు

చెందుతామన్నారు. కార్యక్రమంలో డిడిఎస్ మహిళా సంఘాల బాధ్యులు బాలప్ప, లక్ష్మారెడ్డి, బక్కమ్మ, హరిత, డిడిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి దివ్య, జాతర కో-ఆర్డినేటర్లు వినయ్‌కుమార్, మంజుల, గ్రామ సూపర్‌వైజర్ చుక్కమ్మ, డిడిఎస్ సిబ్బంది అల్గోల్ నర్సమ్మ, చిన్న నర్సమ్మ, శ్రీలయ, బిడెకన్నె చంద్రమ్మ, బాలయ్య, నర్సిములు, ప్రహ్లాద్, హరిత, బక్కమ్మ, శాస్త్రవేత్త ఈ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సింగూరును పర్యాటక కేంద్రంగా మారుస్తాం

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్

**పుల్‌కల్, జనవరి 27, ప్రభాతవార్త:** సింగూరు ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా మారుస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ పేర్కొన్నారు. సోమవారం సింగూరు ప్రాజెక్టును అధికారులతో కలిసి పరిశీలించారు. సింగూరు ప్రాజెక్టులో 50 సీట్ల కెపాసిటీతో నడిచే రెండు అధునాతన సౌకర్యాలతో కూడిన బోట్లను, స్పీడ్ బోట్లను ఏర్పాటు చేయాలని మంత్రి దామోదర్ నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ మాట్లాడుతూ సింగూరు ప్రాజెక్టును తిలకించేందుకు పర్యాటకులు పెద్ద ఎత్తున తరలివచ్చేందుకు మాస్టర్‌ప్లాన్, రోడ్‌మ్యాప్‌లను రూపొందించాలని టూరిజం, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించామన్నారు. ప్రాజెక్టులోని ఐల్యాండ్‌లో వాచ్ టవర్ పైన రెస్టారెంట్, ఫుడ్ కోర్ట్, చిల్డ్రన్ ప్లే ఏరియా, ల్యాండ్ స్కేపింగ్ , ఆర్ట్ స్కేపింగ్, గార్డెన్‌లను అభివృద్ధి పర్చాలన్నారు. ప్రాజెక్టు దిగువ భాగంలో పర్యటకులను ఆకర్షించేందుకుఅవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దిగువ భాగంలోని 29 ఎకరాల్లో 5 కోట్లతో అధునాతన రెస్టారెంట్, 25 అధునాతన కాటేజీలు నిర్మించాలని, చిల్డ్రన్‌ప్లే ఏరియా, ఫుడ్ కోర్టు, గార్డెనింగ్, గ్రీనరీ, ల్యాండ్ స్కేటింగ్, పార్కింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో సింగూరు డ్యాంపై భాగంలో బిటి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలన్నారు. పర్యాటకులకు



సింగూరు ప్రాజెక్టును పరిశీలిస్తున్న మంత్రి దామోదర్

అసౌకర్యం కల్గకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఆర్‌అండ్‌బి ఆధ్వర్యంలో పెద్దారెడ్డిపేట ఎక్స్ రోడ్డునుంచి సింగూరు డ్యాం వరకు రహదారులుగా విస్తరణ చేపట్టాలని, రహదారుల వెంట అధునాతన లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ పాండు, నీటి పారుదల శాఖ అఇకారులు జై భీమ్, నాగజారు, ఇంజనీర్లు రవీందర, జగదీశ్వర్, పర్యటక శాఖ అధికారి నాటరాజ్, రెవిన్యూ అధికారులు ఉన్నారు.

## ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ నగేష్

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 27 ప్రభాతవార్త:** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, ఇతర అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను తెలుసుకుని, వారి నుండి తీసుకున్న 82 దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ వారి సమస్యలను పరిశీలించి పరిష్కార మార్గాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన అన్ని దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేశామని, అట్టి ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో భుజంగరావు, డీఆర్‌డీవో శ్రీనివాసరావు, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, సంబంధిత ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ మను చౌదరి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హామీద్, డిఆర్వో నాగ రాజమ్మ, డిఆర్‌డిఎ పిడి జయదేవ్ అర్యా, వివిధశాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.





## హామీలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు,దాడులు సరికాదు

**ఖండించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు**

**చేర్యాల,జనవరి 27,ప్రభాతవార్త** జనగామ జిల్లా ఎర్రకుంట తండాలో ఆదివారం జరిగిన సభలో బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ చేర్యాల పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వర్‌రావు,అంకుగారి శ్రీధర్‌రెడ్డి,పూర్మ వెంకట్‌రెడ్డి తెలిపారు.హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రశ్నిస్తే దాడులు,అక్రమంగా కేసులు పెట్టడం సరైంది కాదన్నారు.బీఆర్ఎస్ కార్యకర్తల దాడులపై నిలదీసిన ఎమ్మెల్యేను కూడా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు.ఇవన్నీ కూడా ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో ప్రజలే బుద్ది చెబుతారన్నారు.సమావేశంలో బిరెడ్డి ఇన్నారెడ్డి,బూరగోని తిరుపతిగౌడ్,యాట యాదగిరి,యాట పెద్ద బిక్షపతి,ఇప్పకాయల భాస్కర్,ఆవుశర్ల కిషోర్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కొమురవెల్లి, జనవరి 27, ప్రభాతవార్త :** కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన బాల్‌లక్ష్మీ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయంన తెలుసుకున్న బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సిద్దప్ప, బిఆర్ఎస్ నాయకులు గొల్లపల్లి కిష్టయ్య, ముత్యం నర్సింహులుగౌడ్, ఏర్పుల మహేష్, కొండ శ్రీధర్, సార్ల రమేష్, సిలివేరు కనకమల్లేష్, గజ్జె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాటానికి ఉద్యమ కార్యాచరణ

**సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య**

**సంగారెడ్డి బ్యూరో జనవరి 27, ప్రభాతవార్త :**

ప్రజా సమస్యలపై ఐక్య పోరాటాలకు సన్నద్ధమని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య,అన్నారు. సంగారెడ్డి లో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి పార్టీలో చర్చించిన అంశాలు నిర్ణయాలను వివరించారు.పలు కీలక అంశాలపై తీర్మానాల ఆమోదం తెలపడం జరిగిందన్నారు.పేదలకు స్థలాలిచ్చి ఇంటి నిర్మాణానికి .15 లక్షలు ఇవ్వాలిని,కనీసం మద్దతు ధర చట్టం గురించి బిజెపి,కాంగ్రెస్ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని,కోటిన్నర మంది కార్మికులకు కనీస వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నిర్వాసితులకు పరిహారమివ్వాలిని ఈజీఎస్ పని దినాలు 200 లకు పెంచాలిని, మూసి ప్రక్షాళన పేర ఇళ్ల తొలగింపు అన్యాయమని అన్నారు.

రైతాంగం పండిస్తున్న పంటలకు కనీసం మద్దతు ధర కల్పించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ మహాసభ తీర్మానం చేసినట్టు పేర్కొన్నారు.ఎన్నికల ముందు ప్రధాని మోడీ కనీసం మధ్యతర చట్టం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మోసం చేశాడని విమర్శించారు.ప్రధాని మోడీ విడుదల చేసిన కనీస వేతనాలు జీవో సిగ్గుచేటుగా ఉందన్నారు రోజుకు 175 రూపాయలు కూలి ఇస్తే సంబర పడాలని చెప్పడం నిసిగ్గుగా ఉందన్నారు.

రాష్ట్రంలో ఏ బీజేపీ నాయకుడైనా సరే ఆ వేతనంతో తమ కుటుంబాన్ని కడుపుకోగలడా అని ప్రశ్నించారు.ఆరు పంటలకు బోనస్ ఇస్తామని, నాలుగు పంటలకు కనీసం మధ్యతర కల్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా రైతాంగ సమస్యలను పక్కన పెట్టిందని బియ్యబట్టారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో ఐక్య పోరాటాలు నిర్వహించేందుకు ఉద్యమ కార్యాచరణను మహాసభలో ఖరారు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై రాష్ట్ర మహాసభలో చర్చించి పలు కీలక అంశాలపై తీర్మానాలను ఆమోదించామని సిపిఐఎం కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య తెలిపారు. . సమావేశంలో సిపిఐ ఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. అడివయ్య పాల్గొన్నారు.

# మరో మారు రైతుల్లో నిరాశ మిగిల్చిన రైతు భరోసా

**జిల్లాలోని 25 గ్రామాల రైతులకు మాత్రమే రైతు భరోసా జమ, మిగతా రైతులకు ఎప్పుడో స్పష్టత కరువు**

**సంగారెడ్డి బ్యూరో జనవరి 27, ప్రభాతవార్త :**

రైతు భరోసా సంగారెడ్డి జిల్లాలోని రైతులకు మరోసారి నిరాశ మిగిల్చింది. వాయిదా పడుతూ వస్తున్న రైతు భరోసా ఈ నెల 26 నుంచి అరువులు రైతుల ఖాతాల్లో వేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో జిల్లాలోని రైతులు రైతు భరోసా గురించి, జనవరి 26 తేదీ గురించి ఎన్నో ఆశలతో ఎదురు చూశారు. అయినా 26 తేదీన రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమకాలేదు, ఆదివారం కాబట్టి కాలేదేమో అని, ఈనెల 27న సోమవారం రైతు భరోసా డబ్బులు వస్తాయని ఎదురుచూసిన రైతులకు నిరాశే మిగిలింది. సోమవారం సాయంత్రం వరకు కూడా రైతుల ఖాతాలో డబ్బులు రాకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతు భరోసా డబ్బులు ఎప్పుడు వస్తాయో కూడా, స్పష్టంగా తెలియని పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు ప్రభుత్వం ఇచ్చిన మాటను తప్పిందని పలు రైతుల ఆరోపిస్తున్నారు.. రైతు భరోసా అందని ద్రాక్ష లాగానే మిగిలిపోయిందని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులకు సంబంధించి ప్రభుత్వం ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటుందో చెప్పలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆకస్మాత్తుగా నిర్ణయాలతో రైతులు ఇబ్బంది పాలవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో అందరు రైతులకు రైతు భరోసా దక్కని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్నా, పథకాల గురించి మండలానికి ఒక గ్రామానికి చొప్పున ఎంపిక చేసిన విషయం తెలిసిందే. జిల్లాలోని 25 గ్రామలలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. జిల్లాలో ఎంపిక చేసిన 25 గ్రామపంచాయతీలో మాత్రమే రైతు భరోసాను అమలు చేస్తున్నారు. ఆ గ్రామాలలోని అందరూ రైతులకు మాత్రమే రైతు భరోసా ఇస్తున్నారు. దానికి సంబంధించి సోమవారం సాయంత్రంలోగా ఆ రైతుల ఖాతాలో మాత్రమే డబ్బులు జమచేశారు. జిల్లాలోని 25 గ్రామపంచాయతీ సంబంధించి 19933 రైతుల ఖాతాలో, 24 కోట్ల35 లక్షలు జమ అయ్యాయి. వాస్తవానికి సంగారెడ్డి జిల్లాలో సుమారు 7 లక్షల 40 వేల మంది రైతులకు రైతు భరోసా రావాల్సి ఉంది. 25 గ్రామపంచాయతీలు పోగా మిగతా గ్రామాలలోని రైతులకు రైతు భరోసా ఎప్పుడు వచ్చేది కూడా స్పష్టంగా పేర్కొనకపోవడంతో జిల్లాలోని రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈ విషయమై జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ ను వివరణ కోరగా జిల్లాలోని ఎంపిక చేసిన 25 గ్రామాల రైతులకు మాత్రం రైతు భరోసా నిధులు వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు.

## హత్యకు దారి తీసిన వివాహేతర సంబంధం!

**హత్నూర మండలంలో కలకలం రేపిన వ్యక్తి హత్య**

**హత్నూర జనవరి 27, ప్రభాతవార్త :**

హత్యకు గురైన వ్యక్తి మృత దేహాన్ని హత్నూర పోలీసులు సోమవారం గుర్తించారు. హత్యకు వివాహేతర సంబంధం కారణమని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. కామారెడ్డి జిల్లా బిక్కునూరు మండలం మల్లు పల్లి గ్రామానికి చెందిన మాలే నారాయణ (45), గత మూడు సంవత్సరాల క్రితం హత్నూర మండలం, రెడ్డి ఖానాపూర్ గ్రామానికి ఉపాధి నిమిత్తం వచ్చి, ఎఫ్ పి ఓ కార్యాలయంలో సీఈవోగా పనిచేస్తున్నాడు. ఈనెల 24న ఇంట్లో నుంచి వెళ్లిన నారాయణ తిరిగి ఇంటికి రాలేదు. ఈనెల 25న మృతుని భార్య మాలే లక్ష్మి, తన భర్త కనిపించడం లేదంటూ హత్నూర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు పై విచారణ చేపట్టిన పోలీసులు, హత్నూర మండలం పల్పనూరు గ్రామ శివారులో ని, ముళ్ళ పొదల్లలో మాలే నారాయణ మృతి దేహాన్ని గుర్తించారు. బిక్నూర్ కు చెందిన ఒక రాజకీయ పార్టీ నాయకునితో మాలే లక్ష్మికి వివాహేతర సంబంధం ఉందని, అతను మరో ముగ్గురు కలిసి మాలే నారాయణను కిరాతకంగా హత్య చేశారని మృతుని బంధువులు ఆరోపించారు. మృతుని భార్యను పోలీసులు గట్టిగా ప్రశ్నించడంతో, హత్య పతక రచన బయట పెట్టినట్టు తెలిసింది. హత్తుకు పాల్పడిన నలుగురిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించడంతో మృతదేహం పడేసిన స్థలాన్ని నిందితులు చెప్పినట్లు తెలిసింది. ఎలా చంపారు అనేది తెలియాల్సి ఉంది. ఈ విషయమే హత్నూర ఎస్ఐ సుభాష్ మాట్లాడుతూ కేసు దర్యాప్తు చేస్తున్నామని పూర్తి వివరాలు వెల్లడిస్తామని అన్నారు.

## నిబంధనలు పాటించని హోటల్ యాజమాన్యాలు!

**ప్రజల ఆరోగ్యంతో చెలగాటాలు, తనిఖీల్లో వెల్లడి**

**సంగారెడ్డి బ్యూరో జనవరి 27 ప్రభాతవార్త :**

కొందరు హోటల్ యజమాను లాభాపేక్ష మినహా వినియోగదారుల ఆరోగ్యంని పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంగారెడ్డి నియోజకవర్గం కంది మండలం పరిధిలోగల హోటల్ నిర్వాహకులు కొందరు ప్రభుత్వ నిబంధనలను పాటించడం లేదని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాల్సి ఉండగా, అవేవీ పట్టించుకోకుండా నిబంధన పాటించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కంది పరిధిలో నిర్వహిస్తున్న కింగ్స్ ధాబా హోటల్లో ఈనెల 6న ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.కింగ్స్ 1,కింగ్స్ 2 హోటలలో జిల్లా ఆహర పరిరక్షణ విభాగం అధికారిని అమృత శ్రీ ఆధ్వర్యంలోని బృందం తనిఖీలు నిర్వహించింది. ఆహారంలో ఉపయోగించే కల్తీ పదార్థాలను,నాసిరకం వస్తువులను గుర్తించారు. ఆహార పదార్థాలలో కలర్ ఉపయోగించడం పట్ల కింగ్స్ హోటల్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హోటల్లో ఉపయోగించే నీళ్లను టెస్టింగ్ చేయించి వినియోగించాల్సి ఉంటుంది. కానీ యాజమాన్యం వాటర్ టెస్టింగ్ చేయించకుండానే, వినియోగిస్తున్నట్టు తనిఖీలలో గుర్తించారు. హోటలలో పనిచేసే కార్మికుల్లో ఫుడ్ హ్యాండిలింగ్ చేసే కార్మికులకు, మెడికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉండగా, అవేవీ తీసుకోకుండానే కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తనిఖీల్లో గుర్తించారు. రెండు హోటల్లో కూడా ఎక్కడ కూడా మెడికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్లు తీసుకోలేదని తనిఖీలలో గుర్తించారు.ప్రభుత్వ నిబంధనను తూచా తప్పకుండా పాటించాల్సిన హోటల్ యాజమాన్యం, అవేవీ పాటించకుండానే వినియోగదారుల ఆరోగ్యంతో చెలగాటమాడుతుందని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమే సంబంధిత అధికారి రాజేశ్వర్ మాట్లాడుతూ తనిఖీలకు సంబంధించి కింగ్స్ యాజమాన్యానికి నోటీసులు ఇచ్చామని, శాఖపారమైన చర్య నిమిత్తం పై అధికారులకు ప్రతిపాదన పంపించామని అన్నారు.

## మాజీ మంత్రి పద్మారావును పరామర్శించిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్‌చెరు, జనవరి 27,ప్రభాతవార్త:** ఇటీవల అనారోగ్యానికి గురైన మాజీ మంత్రి తెలంగాణ మాజీ డీప్యూటీ స్పికర్, సికంద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావ్‌గౌడ్ ను సికింద్రబాద్‌లోని ఆయన నివాసంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కలిసి పరామర్శించారు. భగవంతుడి కృపతో అతి త్వరగా కోలుకోవాలని, ప్రజా సేవలో పాల్గోనాలని ఆయన అభిలాషించారు.



పద్మారావును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

## మల్లన్న సన్నిధిలో శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విరాళం అందజేత

**కొమురవెల్లి, జనవరి 27, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో శాశ్వత నిత్యాన్నదాన పథకం కింద హైదారాబాద్‌కు చెందిన భక్తుడు కల్లం మహేందర్‌రెడ్డి పూజిత దంపతులు సోమవారం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిత్యాన్నదానం సభ్యునిగా రూ.1 లక్షల116 విరాళంగా అందించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో బుద్ది శ్రీనివాస్, ప్రధాన అర్చకులు మల్లికార్జున్, పర్యవేక్షకులు శ్రీరాములు, ధర్మకర్తల సభ్యులు జయప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.



బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారంచేస్తున్న ఆనంద్‌బాబు

## బోయిన్‌పల్లి మార్కెట్ అభివృద్ధికి పాటుపడతా : ఎమ్మెల్యే

**కంటోన్మెంట్, జనవరి 27 ప్రభాతవార్త:** బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ అభివృద్ధికి సభ్యులు పాటుపడాలని ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ అన్నారు. సోమవారం బోయిన్‌పల్లి యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముందుగా మార్కెట్ ప్రధాన గేట్ ద్వారం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ సమక్షంలో నూతన కమిటీని మార్కెట్ యార్డు కార్యదర్శి వెంకన్న ప్రమాణ స్వీకారం చేయించారు. మార్కెట్ చైర్మన్ ఆనంద్‌బాబు, వైస్ చైర్మన్‌గా డి.బి.దేవేందర్ (దేవుడు)తోపాటు మరో 12 మంది సభ్యులుగా, నలుగురు ఎక్స్ అఫిసియో సభ్యులుగా ఉండగా, మొత్తం 18 మందితో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ప్రమాణ స్వీకారం ఎలాంటి హంగు అర్భాటాలు లేకుండా సాదాసీదాగా జరిగింది. సభ్యులుగా ససాయి శరత్, డి. సంతోష్‌కుమార్, సంతూ, రామన్, బి.క్రిష్ణారెడ్డి, కె.దుర్గేశ్ గౌడ్, సి.అకాశ్ రెడ్డి, అంజద్ పాషా, ఎన్.రాజేందర్, ఎండి.అస్లమ్, గౌతమ్, ఎస్. ప్రభాకర్ ప్రమాణ స్వీకారం చేశారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే : ఎమ్మెల్యే తలసాని

**అడ్డగుట్ట, జనవరి 27 ప్రభాతవార్త:** క్రీడాకారులు గెలుపు,ఓటములను సమానంగా స్వీకరించాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.ఆదివారం రాత్రి మోండా డివిజన్‌లోని ఆదయ్య నగర్‌లో ప్లేగ్రౌండ్‌లో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్స్ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కొంత సమయం కేటాయించాలన్నారు. క్రీడల్లో పాల్గొనడంవల్ల మానసికంగా, శారీరకంగా దృడంగా ఉంటారన్నారు. అనంతరం విజేతలకు తలసాని బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు దినేశ్, విజయానంద్, అఖిలేశ్, మహేష్‌యాదవ్ పాల్గొన్నారు.

## అడ్డగుట్టలో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు వినతిపత్రం అందజేసస్తున్న సౌందర్య

**అడ్డగుట్ట, జనవరి 27 ప్రభాతవార్త:** అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లోని సమస్యలను త్వరగా పరిష్కరించాలని బిజెపి డివిజన్ అధ్యక్షురాలు గాజుల సౌందర్య సోమవారం జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట డివిజన్‌కు చెందిన బిజెపి నాయకులు జి.హంసరాజ్, గెల్లు ఉదయ్‌యాదవ్, శివలింగంచారి, వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్‌కు సన్మానం



మార్కెట్ వైస్ చైర్మన్ దేవుడును సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

**కంటోన్మెంట్, జనవరి 27 ప్రభాతవార్త:** బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు నూతన వైస్‌చైర్మన్‌గా డి.బి.దేవేందర్(దేవుడు)కు అవకాశం కల్పించినందుకు కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ నేత ఇటుక శ్రీకిషన్‌మాదిగ హర్షం వ్యక్తం చేశారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన దేవుడుకు వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు సిఎం రేవంత్‌రెడ్డికి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దేవుడుకు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజిత్ కళ్యాణ్, నవీన్,దుబ్బ సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరిస్తా : రామక్రిష్ణ



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న రామక్రిష్ణ తదితరులు

**కంటోన్మెంట్, జనవరి 27 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించడంతో పాటు మీ కష్టాల్లో తోడు ఉంటానని నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. సోమవారం 6వ వార్డులోని సీతారాంపూర్, శ్రీనివాసస్‌కాలనీ ప్రాంతాల్లో ఆయన పర్యటించి ప్రజా సమస్యలు తెలుససుకున్నారు. బస్తీల్లో డ్రైనేజీ, వరదనీరు, రామన్న కుంట చెరువులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానికులు ఆయన దృష్టి కి తెచ్చారు. తన దృష్టి కి తెచ్చిన సమస్యలను త్వరిత గతిని పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రతీక్ జైన్, అజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారిగా శ్రీనివాస్‌రెడ్డి

**సరూర్‌నగర్, జనవరి 27 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివార్లలోని మహేశ్వరం నియోజకవర్గంలోనున్న బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారిగా ముఖ్యమంత్రి కార్యాలయం (సిఎంఒ)లోని సిఎం ప్రత్యేక కార్యదర్శికి పిఎస్‌గా పని చేస్తున్న పి.శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు. ఇక్కడి కార్పొరేషన్ పాలకవర్గం పదవీ కాలం 26వ తేదీ నాటికి ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం స్పెషలాఫీసర్‌ను నియమించింది. ఈ నేపథ్యంలో శ్రీనివాస్‌రెడ్డి సోమవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టారు.

## మీర్‌పేట్ కార్పొరేషన్ స్పెషలాఫీసర్‌గా ప్రతిమాసింగ్

**సరూర్‌నగర్, జనవరి 27 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరానికి ఆనుకొని ఉన్న మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారిగా రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్ నియమితులయ్యారు. ఈ కార్పొరేషన్ పాలకవర్గం పదవీ కాలం గణతంత్ర దినోత్సవం రోజే ముగిసినందున ప్రభుత్వం ప్రత్యేకాధికారిని నియమించింది. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థల) ప్రతిమాసింగ్ స్పెషలాఫీసర్‌గా అదనపు బాధ్యతలు ఇచ్చారు. ఈ మేరకు ఆమె మీర్‌పేట్ కార్పొరేషన్‌కు ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తూ ఇక్కడి బాధ్యతలు చూస్తారు.

# ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలి

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

**సికింద్రాబాద్, జనవరి 26 ప్రభాతవార్త :** ఫుట్‌పాత్ వ్యాపారమే వారి జీవనాధారమని, వారిపట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారులకు సూచించారు. సోమవారం పద్మారావునగర్‌లో ఫుట్‌పాత్ వ్యాపారులు, పార్కు అభివృద్ధి కమిటీ, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో ఏర్పాటుచేసిన సమావేశంలో అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ఫుట్‌పాత్‌లపై చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని వివరించారు. స్పష్టమైన మార్గదర్శకాలు చేసి వాటి ప్రకారం వ్యాపారాలు చేసుకునే వెసులుబాటు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పలు కాలనీల ప్రజలు మాట్లాడుతూ రోడ్లపై ఇష్టానుసారంగా వ్యాపారాలు నిర్వహించుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తమ కాలనీలలోకి వెళ్లే రోడ్లను సైతం ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా కాలనీలలో వాహనాలను సైతం అడ్డగోలుగా పార్కింగ్ చేస్తున్న కారణంగా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. స్పందించిన తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు, ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలని స్పష్టం చేశారు. ఫుట్‌పాత్ వ్యాపారులకు త్వరలో ఫొటోతో కూడిన గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందని, ట్రాఫిక్ పోలీసు అధికారులు నిర్దేశించిన ప్రాంతాలలో మాత్రమే వ్యాపారాలు నిర్వహించుకోవాలని ఆదేశించారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపట్ల కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో కార్పొరేటర్ హేమలత, డీఎంసీ సమ్మయ్య, ట్రాఫిక్ శ్రీనివాస్, వాటర్‌వర్క్స్ వినోద్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, చక్రధర్‌యాదవ్, పుశ్వంత్‌రెడ్డి, మహేందర్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, అంబులెన్స్ సురేష్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభినంద్ కుమార్ షావలి

## కేసులు సత్వర పరిష్కారానికి న్యాయవాదుల పాత్ర కీలకం

### హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభినంద్ కుమార్ షావలి

**చిక్కడపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:** రాష్ట్ర హైకోర్టులో కేసులు త్వరగా పరిష్కరించే అంశంలో న్యాయవాదుల పాత్ర కీలకమని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభినంద్‌కుమార్ షావలి అన్నారు. కోర్టులో స్టెనోగ్రాఫర్ల సంఖ్యను పెంచేందుకు సిఫార్సు చేస్తానని హామీ ఇచ్చారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలని, దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయుల త్యాగాలను ఎవరూ కూడా మరువద్దని, వారు చూపిన బాటలో ముందుకు సాగాలన్నారు. బార్ అసోసియేషన్ ఆఫ్ లేబర్ కోర్ట్స్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.రఘు రామ్‌రెడ్డి, మధుసూదన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు జస్టిస్ అభినందన్ కె.షావలీ హాజరై జాతీయ పతాకాన్ని ఆదివారం ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమంలో లేబర్‌కోర్టు ప్రిసైడింగ్ ఆఫీసర్ జీవిఎన్.భరతలక్ష్మి, పారిశ్రామిక ట్రిబ్యునల్ చైర్మన్ కోకా రాధాదేవి, అసోసియేషన్ ఉపాధ్యక్షులు వి.తిరుపతిరెడ్డి, కిరణ్‌కుమార్ యాదవ్, సం యుక్త కార్యదర్శి ఎఎస్.రవియా బేగం, లైబ్రరీ కార్యదర్శి ఎం.సుబ్ర హ్మణ్యశాస్త్రి, కోశాధికారి బి.కిరణ్‌కుమార్, కార్యవర్గసభ్యులు డి.విలాస్, రమేశ్ పాల్గొన్నారు.

## శాస్త్రీయ నృత్య అభ్యాసకులకు ఉపయుక్తం నాట్యశాస్త్ర పుస్తకం




నాట్యశాస్త్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న హరికృష్ణ, భట్టాచార్య,ఆనంద్, రమాదేవి

**నాంపల్లి, జనవరి 27 ప్రభాతవార్త :** కూచిపూడి నాట్యగురువు రమాదేవి రాసి నాట్యశాస్త్ర పుస్తకం భారతీయ శాస్త్రీయ నృత్యాలు అభ్యసించేవారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది సులువుగా అర్థమవుతుందని కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డుగ్రహీత పి.ఎల్.భట్టాచార్య అన్నారు. రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రముఖులు తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, కూచిబొట్ల ఆనంద్, భాగవతుల సేతు రాం, డా. రమాదేవి, శ్వేతప్రసాద్ తదితరులతో కలిసి నాట్యశాస్త్ర పుస్తకాన్ని ఆవిష్కరించి రచయిత్రిని ఎంతగానో అభినందించారు. నాట్యశాస్త్ర సంక్షిప్తంగా తయారుచేసి ఆంగ్లంలోకి అనువదించి అందించాలని కూచిబొట్ల ఆనంద్ అన్నారు. ఈ పుస్తకం సర్టిఫికెట్‌లో ఉండి డిప్లమా, డిప్లమా నుండి డిగ్రీ, డిగ్రీ నుండి మాస్టర్స్‌కి తీసుకుపోయే శక్తిసామర్థ్యాలు పుష్కలంగా ఉన్నటువంటి వ్యక్తి రమాదేవి అని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా అతిథులంతా కలిసి రచయిత్రి నాట్యగురు రమాదేవిని ఘనంగా సత్కరించారు.

## ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయాలి : డిఈ

**మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 27 ప్రభాతవార్త :** విధి నిర్వాహణలో ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయాలని రాజేంద్రనగర్‌డివిజనల్ ఇంజనీరు రత్నాకర్ రావు అన్నారు. శివరాంపల్లిలోని విద్యుత్ కార్యాలయంలో డిఈ రత్నాకర్ రావుకు విద్యుత్ ఉద్యోగుల 1104 సంఘం రాజేంద్రనగర్ డివిజన్ అసోసియేషన్ ప్రతినిధులు కలసి నూతన సంవత్సరం 2025 డైరీని అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల 1104 సంఘం రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు ఏ.శ్రీహరి రావు,ప్రధాన కార్యదర్శి ఎంఎ అజీమ్,వర్కింగ్ ప్రెశిడెంట్ డి.శ్రీనివాస్,అదనపు కార్యదర్శి రమణ, కోశాధికారి వి.వరప్రసాద్,సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రతినిధి బాబూరావు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర రావు, మణిరాం, యాదయ్య, వి.రాజారాం,జెఎఓ బి.శ్యామ్ సుందర్ సింగ్, సీనియర్ అసిస్టెంట్ మల్లేషం, పద్మనాభం, మహేందర్, చందు పాల్గొన్నారు.



డిఈ రత్నాకర్‌రావుకు కొత్త డైరీని అందజేస్తున్న యూనియన్ ప్రతినిధులు




జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్‌తో సమావేశమైన కార్పొరేటర్

## కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### -జోనల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్న సందర్భంగా జోనల్ కమిషనర్‌ను స్థానిక కార్పొరేటర్ పావనీ వినయకుమార్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్ జవహర్ నగర్ వ్యాయామశాల, ఆటస్థలము మరియు కళ్యాణ మండప పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు నర్మెట్ట మల్లేష్, కమిటీ సభ్యులు మహేందర్, కృష్ణ, షరీఫ్ తదితర సభ్యులతో కలిశారు. జవహర్ నగర్ కమ్యూనిటీ హాలు అభివృద్ధి పనులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. డివిజన్ లోని పెద, మధ్యతరగతి కుటుంబాలకు వారి శుభకార్యాలు,పలుకార్యక్రమాలు జరుపుకోవాడానికి నిర్మించిన కమ్యూనిటీ హాల్ ఇప్పుడు శుభకార్యాలు నిర్వహించుకునేందుకు భారంగా మారిందని, హాల్ లో కనీస సౌకర్యాలు లేవని, కార్యక్రమాలు నిర్వహించేందుకు జిహెచ్ఎంసికి రుసుము చెల్లించినా,బయటనుండి మంచినీటిని కొనుగోలు చేసుకునే భారం పడుతుందని, ఫలితంగా అవసరమైన వసతులను ఏర్పాటు చేసుకునేందుకు ఇబ్బందికరంగా మారిందని, విద్యుత్తు సరఫరా మెరుగుపర్చడానికి వైరింగ్ ను క్రమబద్ధీకరించాలని, బుకింగ్ కొరకు డబ్బులు చెల్లించినా,వసతులను అదనపు ఖర్చులు చేయలసి వస్తుందని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారని కార్పొరేటర్ అధికారులకు వివరించారు. ప్రత్యేక దృష్టివహించి, కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేసి హాల్ అభివృద్ధి చర్యలకు అధికారులను ఆదేశించాలని కార్పొరేటర్ కోరారు. ముందస్తుగా కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిన నేపథ్యంలో వెంటనే హాల్‌వద్ద సెక్యూరిటీ గార్డ్‌ను నియమించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వెంటనే సెక్యూరిటీ గార్డ్ ను నియమించి, అతి త్వరలో కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## విద్యార్థులు జ్ఞానాన్ని సంపాదించుకోవాలి

### పిఎస్ఎన్.మూర్తి

**చిక్కడపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:** విద్యార్థులు అంతా కలిసి రాజ్యాంగాన్ని కాపాడుకోవడంతో ఇందుకు కావలసిన జ్ఞానాన్ని సంపాదించుకోవాలని ఇండియన్ డిఫెన్స్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ పూర్వ అధికారి, ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్వైజర్ పిఎస్ఎన్.మూర్తి అన్నారు. సోమవారం బాగ్ లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థలో దళిత స్త్రీ శక్తి ఆధ్వర్యంలో "మహిళా సాధికారతే దేశ సాధికారత "అనే అంశం పై సభ జరిగింది. దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గెడ్డం ఝాన్సి అధ్యక్షతన జరిగిన సభలో పిఎస్ఎన్.మూర్తి మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో ఆలోచనా రహితంగా కుల, మత, వర్గ భేదాలతో మనుషులు ఘర్షణపడుతున్నారని, అంబేద్కర్ చూపించిన దారి లో సమానత్వంతో మనమంతా మెలగాలని, దానికోసం యువతరం హేతుబద్ధంగా ఆలోచించాలన్నారు. అంబేద్కర్ విద్యాసంస్థల డైరెక్టర్ విష్ణు ప్రియ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ రాజ్యాంగాన్ని చదవాలని, పరిణితితో విద్యను అభ్యసించాలన్నారు. స్త్రీలు కొన్నిరంగాలకు పరిమితంకాకుండా విభిన్న రంగాల్లోనూ సమభాగం సాధించాలన్నారు. గెడ్డం ఝాన్సీ మాట్లాడుతూ మహిళా సాధికారతే దేశ సాధికారతకు ఏకైక మార్గమన్నారు. మహిళల సాధికారతకు బాట వేసిన సావిత్రి బాయి ఫూలే, బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. స్త్రీ సాధికారతకు తోడ్పడే విద్య, వికాసం, విజ్ఞానం పొందాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఫోర్ట్ ఫెలోషిప్ సిద్దోజి రావు, ఎంబిఎ కళాశాల ప్రిన్సిపాల్ అప్పలయ్య, విజయేంద్ర కుమార్, కృష్ణకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలుగు కవిత్వంలో ఆద్యుడు కవి కాశీపతి : జస్టిస్ చంద్రయ్య

**నాంపల్లి, జనవరి 27 ప్రభాతవార్త :**

గద్వాల్ ఆస్థానకవి కవిసింహ పోకూరి కాశీప్రత్యవధానుల 133 జయంతోత్సవం నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని సమావేశమందిరంలో ప్రముఖ వక్తలు తెలుగు కవిత్వం లో ఆద్యుడు కవికాశీపతి అన్నారు. తెలుగు ఏకాక్షరి, ద్వ్యక్షరి, దశాక్షరి తదితర అక్షర కవిత్వానికి చిత్ర కవిత్వానికి కాశీపతిని మించినవారు లేరని, కాఫీదండకాన్ని వందసంవత్సరాలు ముందే ఆయన అందించారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జస్టిస్ గుండా చంద్రయ్య పాల్గొని కవిసింహ పోకూరి కాశీపతి పీఠం వ్యవస్థాపకులు గార్లపాటి గురుబ్రహ్మాచార్యులు ప్రచురణకార్తగా సంపాదకులు పి.చంద్రప్రకాష్, కె.కనకాచారి, కె.వెంటక గణేష్‌బాబు వ్యవహరించి కాశీపతి అవధానులు శ్రీశౌరి శైశవలీల గ్రంథాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వేముల గౌరీ శంకర్, కార్యదర్శి బెజ్జంకి జగన్నాధచార్యులు, సమన్వయకర్త బిట్టు వెంకటేశ్వర్లు ప్రతీ సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రయ్య గౌరీశంకర్, వెంకటేశ్వర్లు ప్రముఖ కవులు రాధాశ్రీ, చింతా రామకృష్ణ, రత్నశర్మలను ఘనంగా సత్కరించారు. అనంతరం కవిసమ్మేళనం నిర్వహించి పాల్గొన్న 35మంది కవులను ఘనంగా సన్మానించారు.




అమరణ నిరాహార దీక్ష విరమిస్తున్న ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త

## బోనాల శ్రీనివాస్‌గుప్త ఆమరణ నిరాహారదీక్ష విరమణ

**అఫ్జల్‌గంజ్, జనవరి 27 ప్రభాతవార్త:** పొట్టి శ్రీరాములు యూనివర్సిటి పేరును యధావిధిగా కొనసాగించాలని కోరుతూ అమరణ నిరాహారదీక్ష చేపట్టిన ప్రజా ఏక్తా జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త సోమవారం అఫ్జల్‌గంజ్ పోలీసులు, ఒంగోలు జిల్లా పొట్టి శ్రీరాములు అభిమాన సంఘం అధ్యక్షులు నాగ అంజయేయులు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. పోటిశ్రీరాములు యూనివర్సిటి కొనసాగించాలని డిమాండ్ చేస్తు ఈనెల 26వ తేదిన జాతీయ జెండాను ఎగురవేసి అమరణ నిరాహార దీక్షా చేపట్టిన విషయంవిధితమే ఈ సందర్భంగా బోనాల శ్రీనివాస్‌గుప్త చేపట్టిన అమరణ నిరాహదీక్షకు నాగేంద్రకుమార్, పి.తిరుమలగుప్త, గోషామహల్ నియోజకవర్గంకు చెందిన నాయకులు ఎం.కె.నరేందర్, శ్రీనివాస్, డాక్టర్ నాగేష్ తదితరులు తరలి వచ్చి మద్దతు పలికారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మొండివైఖరి మూలంగాఉన్న యూనివర్సిటికి పేరును తొలగించడం పట్ల తీవ్రంగా వ్యతిరేకించారు.తనకు మద్దతు పలికిన ప్రతి ఒకరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తానన్నారు.

## వెయ్యి గొంతులు, లక్ష డప్పులు దండోరా



వెయ్యి గొంతులు ..లక్షడప్పులు విజయవంతం చేయాలంటూ దండోరా

**బేగంబజార్, జనవరి 27 ప్రభాతవార్త:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఇచ్చిన పిలుపు మేరకు స్వామి వివేకనందనగర్ హరిజనబస్తీలోని అంబేద్కర్, జగ్జజీవన్‌రామ్, వివేకానంద విగ్రహాల ముందు చార్మినార్ నియోజకవర్గం అధ్యక్షుడు చెన్నపాక యాదగిరిమాదిగ ఆధ్వర్యంలో వెయ్యిగొంతులు, లక్షడప్పుల కార్యక్రమాన్ని నిర్వహించి దండోరా వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి ఎబిసిడి వర్గీకరణ సాధనకు అలుపు ఎరగని పోరాటం మంద కృష్ణమాదిగ చేస్తున్నట్లు చెప్పారు. ఆగస్టు 1వ తేదిన దేశంలోని అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ధర్మసనాం ఏడుమందితో కూడిన బెంచ్‌లోని ఆరుమంది ఎబిసిడికి అనుకూలంగా తీర్పు చెప్పడం జరిగిందన్నారు. అది జీర్ణించుకోలేని మాలల్లోని కొంతమంది వర్గీకరణకు అడ్డు పడుతున్నట్లు చెప్పారు. వచ్చేనెల 7వ తేదిన చేపట్టిన వెయ్యిగొంతులు, లక్షడప్పుల దండోరా విజయవంతం చేయాలన్నారు.ఈకార్యక్రమంలో చార్మినార్ నియోజకవర్గం పర్యవేక్షకులు సి.కృష్ణ, నర్సింహస్వామిమాదిగ, పురానాపూల్ డివిజను ఇన్‌చార్జ్ ఊదరి నందకుమార్‌మాదిగ, సంఘం అధ్యక్షులు ఎం.పి సదానంద్, మహిళా అధ్యక్షురాలు బేబిరాణి, మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యక్షులు కె.ఎం.గురుచరణ్, ప్రధాన కార్యదర్శి మాదిగ ప్రభాకర్, యువజన అధ్యక్షులు పి.మహేందర్, బాబు, పి.రామ్‌దాస్, జ్ఞాన్, బాల్‌రాజ్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**బేగంబజార్, జనవరి 27ప్రభాతవార్త:** సంస్థ నారాయణ విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు బేగం బజార్ సిబిడి ఎడిఇ వెంకటేశ్వర్లు తెలిపారు. సంస్థనారాయణ, సంజయ్ నగర్, ఎంసిహెచ్ క్వార్టర్స్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారు. కాగా గోశాల 11కెవి ఫీడర్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం1 గంటల 30 నిమిషాల వరకు శివాజీ విగ్రహం,హతిబౌలి,పోలీసు క్వార్టర్స్ తదితర ప్రాంతాలల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందన్నారు.సబ్జిమండి,డాల్ఫిన్ హోటల్ 11కెవి విద్యుత్‌ఫీడర్ మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు సబ్జిమండి, పోస్ట్ఆఫీస్, ఆర్ టెంపుల్,గోపి హోటల్,డాల్ఫిన్ హోటల్ తదితర ప్రాంతాలల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు బేగంబజార్ సిబిడి ఎడిఇ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఆర్యవైశ్యులు సేవాభావంతో ముందుకు సాగాలి

**చిక్కడపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:** ఆర్యవైశ్యులందరు సేవాభావంతో ముందుకు సాగాలని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫేషనల్స్ హైదరాబాద్ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నమఃశివాయ, రవిగుప్త, కోశాధికారి బద్రినాథ్ కోరారు. సోమవారం ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని కేంద్ర కార్యాలయంలో ఉన్నత చదవులకోసం 20 మంది పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.3వేల చొప్పున స్కాలర్‌షిప్ అందించే కార్యక్రమం జరిగింది. ఉప్పల్‌కు చెందిన రామకృష్ణకు స్వయం ఉపాధి కింద రూ.40వేల విలువచేసే జిరాక్స్ మిషిన్, రూ.5వేల విలవచేసే ప్రావిజన్స్ ను జయలక్ష్మికి అందించగా పేదలకు,ఆనాధాశ్రమాలకు నిత్యావసర వస్తువులను, పేద ఆర్య వైశ్యవర్గాలకు రూ.7వేలు అందించారు.కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పి.రమేశ్, రామవతారం, మారం లక్ష్మయ్య, రామారావు పాల్గొన్నారు.

## పద్మ అవార్డులలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

### ఆర్‌పిఐ నేత పద్మారావు

**సైఫాబాద్, జనవరి 27 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వ్యక్తులకు పద్మ అవార్డులను కే ంద్ర ప్రభుత్వం నిరాకరించి తీరని అన్యాయం, అవమానం చేసిందని ఆర్‌పిఐ, అఖిల భారత అంబేద్కర్ యువజన సంఘం ఆరోపించింది. రాష్ట్రంలో ప్రముఖులైన ప్రజా గాయకుడు గద్దర్, ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య, ప్రముఖ కవులు అందేశ్రీ, గోరేటి వెంకన్న, జయధీర్‌తిరుమలరావు తదితర ప్రముఖుల పేర్లను రాష్ట్ర ప్రభుత్వం పద్మ అవార్డులకు ప్రతిపాదించినప్పటికి కేంద్రం పట్టించుకోకపోవడం దారుణమని ఆర్‌పిఐ తెలుగు రాష్ట్రాల ఇన్‌ఛార్జి టి.పద్మారావు, సంఘం నాయకులు వినయ్‌కుమార్, ప్రమోద్‌కుమార్, దాసరి ప్రభు తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. పద్మ అవార్డుల విషయంలో సిఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఆయన కేంద్రాన్ని నిరసిస్తూ పిఎం, కేంద్ర మంత్రుల కార్యక్రమాలను బహిష్కరించాలని వారు సూచించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై పక్షపాతం, సవతి తల్లి ప్రేమ చూపుతున్నదని, ఈ విషయాన్ని సిఎం బహిర్గతం చేయాలని, న్యాయం జరిగేలా పోరాటం చేయాలని వారు కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుల తత్వం, అగ్రవర్ణాలకు అనుకూలంగా బంధుప్రీతీ చూపించడం, ఎస్సీ, ఎస్టీ వ్యక్తులపై వివక్ష చూపించి పద్మ అవార్డులను రాజకీయ పద్మ అవార్డులుగా మార్చిందని వారు ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నిజమైన ప్రముఖులకు పద్మ అవార్డులను ప్రకటించి తన చిత్తశుద్ధిని రుజువు చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## కళాకారులపాలిట నిధి .... కళానిధి

**రవీంద్రభారతి, జనవరి 27 ప్రభాతవార్త :**

కళలకు పట్టంకట్టి, ప్రతి భావంతులకు మంచి గుర్తింపువచ్చేలా చేయడమే ధ్యేయంగా స్థాపించిన కళాకారుల పాలిట నిధి కళానిధి అని వక్తలన్నారు. రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్క రించుకొని అద్భుత ప్రతిభగల చిన్నారులను ఆహ్వానించి వారి కళను వంశీ సంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు కళాబ్రహ్మ శిరోమణి వంశీరామరాజు, సినీ ప్రొడ్యూసర్, డైరెక్టర్ విజయ్‌వర్మ, ఎల్.పి.రావు తదితరులు అతిథులుగా విచ్చేసి ఆయా ప్రదర్శనలు కావించి చిన్నారి కళాకారులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారి కళాకారులు ప్రద ర్శించిన పలునృత్యాలు ఎంతగానో అలరించి అబ్బురపరిచాయి. రజిని శ్రేయోభిలాషిగా ఆమె చేపట్టే కార్యాక్రమాలన్నీ దిగ్విజయం కావాలని కోరుకుంటున్నా అన్నారు.

# బాలకృష్ణ సేవలు కేంద్ర ప్రభుత్వం గుర్తించటం అభినందనీయం

**ముషీరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:**

నటుడిగా దాదాపు 50 సంవత్సరాలుగా తెలుగు చలన చిత్రపరిశ్రమకు, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ ఛైర్మన్‌గా పేద రోగులకు ఎనలేని సేవలు అందిస్తూ, మూడుసార్లు హిందూపురం శాసనసభ్యునిగా ప్రజాభిమానంతో హ్యాట్రిక్ సాధించిన నందమూరి బాలకృష్ణ సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి, ఆయనకు పద్మభూషణ్ అవార్డు ప్రకటించటం అభినందనీయమని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా కొనియాడారు. సోమవారం సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ నేతలు బాలకృష్ణను కలిసి, శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ తండ్రి ప్రమేయం లేకుండా స్వశక్తితో ఎదిగిన బాలకృష్ణ, ఎవరి ప్రలోభాలకు లోనుకాకుండా తనకంటూ ఒక వ్యక్తిత్వాన్ని ఏర్పరచుకున్నారని, అటువంటి బాలకృష్ణ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, శ్యాంసుందర్, ప్రమీల, చంద్రమోహన్, భానుప్రకాష్, సత్యనారాయణ, కిరణ్, వీరబాబు, జి.అనిల్‌కురుమ పాల్గొన్నారు.



బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతున్న సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ నేతలు

## యువత దేశభక్తితో పాటు క్రమశిక్షణ కలిగివుండాలి

### తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎన్‌సిసి డైరెక్టరేట్ ఉప డైరెక్టర్ జనరల్ కర్నల్ సమీర్‌శర్మ



విద్యార్థులతో ఎన్‌సిసి డైరెక్టరేట్ ఉప డైరెక్టర్ జనరల్ కర్నల్ సమీర్‌శర్మ

**గజ్వేల్, జనవరి 27 (ప్రభాతవార్త):**యువత దేశభక్తితో పాటు క్రమశిక్షణ కలిగివుండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను దేశబక్తులుగా తీర్చిదిద్దడానికి ప్రోత్సహించాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎన్‌సిసి డైరెక్టరేట్ ఉప డైరెక్టర్ జనరల్ కర్నల్ సమీర్‌శర్మ పేర్కొన్నారు. ఆదివారం ములుగు మండలంలోని వంటిమామిడి గ్రామ శివారులో ఉన్న వెరిటాస్ సైనిక్ స్కూల్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెరిటాస్ సైనిక్ స్కూల్ నిర్వహణ బృందం చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈ వేడుకల్లో ఆకర్షణీయమైన ఎన్‌సిసి పరేడ్ మరియు చిన్నారుల నుండి పై తరగతి విద్యార్థుల వరకు నిర్వహించిన రకరకాల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకర్షణీయంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమానికి స్కూల్ చైర్మన్, మాజీ ఆర్మీఅధికారి డాక్టర్‌బి.శేషారెడ్డి హాజరై వేడుకను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బి.సందీప్‌రెడ్డి, డీన్ వినోద్ బంగా, వైస్ ప్రిన్సిపాల్ మానసాచౌదరి, ఎన్‌సిసిఇన్‌స్ట్రక్టర్‌సుబేదార్‌మేజర్, పివి.రెడ్డి పాల్గొన్నారు.

## వసంత పంచమికి ప్రత్యేక బస్సులు

**గజ్వేల్ టౌన్, జనవరి 27 (ప్రభాతవార్త):**గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని వర్గల్ మండలకేంద్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ విద్యాసరస్వతి క్షేత్రంలో జరుగనున్న వసంత పంచమి వేడుకలకు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డిపో నుండి ప్రత్యేక బస్సులను నడుపనున్నట్లు డిపో మేనేజర్ పావన్ తెలిపారు. సోమవారం విద్యాసరస్వతి క్షేత్ర వ్యవస్థాపకులు యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతిని డిపో మేనేజర్ పావన్, అసిస్టెంట్ మేనేజర్ బాబునాయక్‌లు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 2, 3 తేదీలలో సికింద్రాబాద్ నుండి విద్యాసరస్వతి ఆలయం వరకు, వర్గల్ చౌరస్తా నుండి ఆలయం వరకు ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు తెలిపారు. కావున భక్తులు ఆర్టీసీ బస్సులను ఉపయోగించుకోవాలని కోరారు.

## నేడు పంచలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

**మనూర్, జనవరి 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బాధల్‌గావ్ గ్రామంలోని పంచ లింగేశ్వర ఆలయంలో ఈ నెల 28న క్రోదినామ సంవత్సరం పుష్యమాసం మాస శివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని ఆలయంలో మండల పరిధిలోని రాణాపూర్ గ్రామానికి చెందిన పి చందర్‌రావు పాటిల్ కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు పేర్కొన్నారు. ఆలయంలో ఉదయం 6 గంటలకు అభిషేకం, పూజా కార్యక్రమాలు, రాత్రి 7 గంటలకు అన్నదానం కార్యక్రమం ఉంటుందన్నారు. రాత్రి 9 గంటల నుంచి ఆలయంలో భజన కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు సూచించారు.

## హిలంపూర్‌లో ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత



ఇరువర్గాలకు నచ్చజెప్తున్న పోలీసులు

**ములుగు, జనవరి 27 (ప్రభాతవార్త):**స్మశానవాటిక స్థలం కోసం ముస్లీం, హిందువుల మధ్య గొడవలు జరిగిన సంఘటన ములుగు మండలం బహిలంపూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామంలోని ముస్లీంల కోసం స్మశానవాటిక స్థలాన్ని కేటాయించగా అక్కడ సమాధులు చేయకుండా గ్రామంలోని దేవాలయం నిర్మాణం చేసే స్థలం పక్కన సమాధులు పెడతామని అనడంతో గ్రామంలోని ఇరువర్గాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి, ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్‌లు సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకొని ఇరువర్గాలకు నచ్చజెప్పే ప్రయత్నం చేయగా కొందరు పోలీసులపై దురుసుగా ప్రవర్తించారు. ఇరువర్గాలకు నచ్చజెప్పి గ్రామంలో అందరు కలిసి ఉండాలని, గొడవలకు తావు ఇవ్వకూడదని కోరారు. శాంతిభద్రతలకు ఎవరైనా భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### . డిపిఓను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**శివ్వంపేట, జనవరి 27 ప్రభాతవార్త :** శివ్వంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు సోమవారం జిల్లా పంచాయతీ అధికారియాదయ్యను మర్యాదపూర్వకంగాకలిసి శాలువాతోఘనంగా సన్మానించారు. అనంతరం పిల్లుట్ల గ్రామ సమస్యలపై చర్చించి గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి జరిగేలా కృషి చేయాలని అధికారిని కోరినట్లు కాంగ్రెస్ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పెద్దపులి సతీష్, దినేష్ రెడ్డి, కన్నయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

### భవన నిర్మాణంలో భూకంపాలను తట్టుకునే పరిజ్ఞానం

**పటాన్‌చెరు, జనవరి 27, ప్రభాతవార్త:**

భూకంపాలను తట్టుకునేలా భవనాలను రూపొందించేందుకు అత్యాధునిక పరిజ్ఞానం, వినూత్న పద్ధతులు అందుబాటులో ఉన్నాయని ఎన్ఐటీ సూరత్కల్ మాజీ డీన్ (విద్య) ప్రొఫెసర్ కట్టా వెంకటరమణ చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ భూకంప శాస్త్రం - గత భూకంపాల నుంచి నేర్చుకోవడం అనే అంశంపై సోమవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. భూకంప నిరోధక భవన నిర్మాణ డిజైన్ కోసం బేస్ ఐసోలేషన్ టెక్నిక్, బ్రేసింగ్ సిస్టం వంటి పలు వినూత్న పద్ధతులు ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయన్నారు.

ఎయిర్ బ్యాగ్ విధానంలో, భూకంపం వచ్చినప్పుడు భవనం కొద్దిగా పైకి లేచి, ప్రకంపనలు తగ్గిపోగానే యథాతథ స్థితికి వచ్చే అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కూడా అందుబాటులో ఉందన్నారు. భూకంపాలు సహజంగా టెక్టోనిక్ ప్లేట్లు ఢీకొనడం వల్ల సంభవిస్తాయని, సీస్మోగ్రాఫ్ ద్వారా దాని తీవ్రతను కొలుస్తారని చెప్పారు. భూకంప సంఘటనలకు వ్యతిరేకంగా భద్రత, స్థితిస్థాపకతను పెంచడానికి అనుగుణంగా నిర్మాణాలను రూపొందించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. స్ట్రక్చరల్ ఇంజనీరింగ్, నిర్మాణ పద్ధతులు ప్రపంచ వ్యాప్తంగా గణనీయంగా అభివృద్ధి చెందాయని, అయితే అనేక భూకంప ప్రయోగాలు ఖరీదైనవి కావడంతో, అవి సంభవించినప్పుడు వివిధ దేశాల నిపుణులు క్షేత్ర ప్రయోగాలద్వారా నష్టాన్ని అధ్యయనం చేయడమే గాక, డిజైన్ లోపాలను గుర్తించి, మెరుగైన ఇంజనీరింగ్ పద్ధతులను రూపొందిస్తారని వివరించారు. కుప్పకూలిపోకుండా ఊగగల, శక్తిని గ్రహించగల నిర్మాణాలను రూపొందించడం చాలా అవసరమని డాక్టర్ కట్టా స్పష్టీకరించారు. వంగేగుణము, ఉపబలం సూత్రాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా, ప్రకృతి శక్తులను తట్టుకునే భవనాలను మనం సృష్టించవచ్చని, అందులో నివాసం ఉండేవారికి తగిన భద్రత కల్పించవచ్చని అన్నారు. కాన్పూర్ ఐఐటీ వెబ్ సైట్, నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఫర్ ఎర్త్ క్వేక్ ఇంజనీరింగ్ (ఎన్ఐసీఈఈ) వంటి వాటిని తరచూ సంప్రదించడం ద్వారా పలు ప్రాజెక్టులు, పరిశోధనలు చేపట్టే వీలుందంటూ ప్రొఫెసర్ వెంకటరమణ విద్యార్థులను ప్రోత్సహించారు. వారడిగిన పలు ప్రశ్నలకు జవాబులిచ్చారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ చేపూరి అఖిలేష్ అతిథిని విద్యార్థులకు పరిచయం చేసి, ఆయన విలువైన సమయాన్ని కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# భావోద్వేగాలతో ముగిసిన కౌన్సిలర్ల వీడ్కోలు

## పదవులున్నా, లేకున్నా ప్రజల్లోనే ఉంటాం: కౌన్సిలర్లు

**చేర్యాల, జనవరి 27, ప్రభాతవార్త** ప్రజలకు జవాబుదారీగా బాధ్యతలు నిర్వర్తించి, సంతృప్తితో కొందరు అసంతృప్తితో మరి కొందరు కౌన్సిలర్లు వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్ పాలకమండలి పదవి కాలం ముగిసిన సందర్భంగా సోమవారం చేర్యాల పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాలులో కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యుల ముగింపు సన్మాన సభ కార్యక్రమం అధికారులు ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమీషనర్ సుంచు నాగేందర్ అధ్యక్షతన జరుగగా కార్యక్రమానికి ముఖ్యతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ చేర్యాల పట్టణ ప్రజలు వారికి సేవ చేయడానికి తమకు బాధ్యతలు అప్పగించారని ఈ ఐదేండ్లలో తమ వంతుగా సేవలు అందించామన్నారు. వారికి సహాయ సహకారాలు అందించిన మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పదవుల్లో ఉన్నా లేకున్నా ప్రజల్లో నిరంతరం ఉండి సేవ చేస్తామని వారి సన్మాన సభ కార్యక్రమంలో తెలిపారు. అనంతరం 12 మంది కౌన్సిలర్లతో పాటు కో-ఆప్షన్ సభ్యులకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు అధికారులు, నాయకులు వారికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఏపార్టీ వారైన సరే ఏ ఆపద వచ్చిన వారికి ఎల్లప్పుడు తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ ప్రాంతాన్ని అందరం కలిసి కట్టుగా ఉండి అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

### గడపగడపకు వెళ్ళి కాళ్ళుమొక్కి నన్ను కౌన్సిలర్ చేసింది మా అమ్మ...మంగోలు చంటి

చిన్నప్పటి నుండే నేను రాజకీయంగా ఎదగాలని అనేక రకాలుగా నన్ను మా అమ్మ ప్రోత్సహించేది. అప్పుడే చేర్యాల మున్సిపాలిటి 12 వార్డులతో ఏర్పాటు అయి నాకు 3వవార్డులో కౌన్సిలర్‌గా పోటి చేసే అవకాశం దొరికింది. అప్పుడు నా వయస్సు 25 ఏండ్లు, బీఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీలో కార్యకర్తగా పనిచేస్తున్నాను. చిన్నవయస్సు అయినప్పటికీ మా అమ్మ నాకిచ్చిన ధైర్యంతో ముందుకెళ్ళాను. కౌన్సిలర్‌గా పోటీచేయాలని నిర్ణయించుకోవడంతో బీఆర్ఎస్ పార్టీ కూడా తనకు టికెట్ ఇచ్చి అవకాశం కల్పించిందన్నారు. అయితే తనకు



వీడ్కోలు సమావేశంలో కౌన్సిలర్లు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ధీటుగా మరో పార్టీకి చెందిన నాయకుడు బలంగా ఎదుర్కొన్న ఆ సమయంలో మా అమ్మ ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరి కాళ్ళపై పడి తన బిడ్డకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రాధేయపడటంతో 3వ వార్డు ప్రజలు తనను ఆదరించి గెలిపించారన్నారు. కౌన్సిలర్‌గా గెలవడానికి మా అమ్మ కష్టం, 3వవార్డు ప్రజల దీవేన ఉందన్నారు. కాని ఈరోజు వీడ్కోలు సమావేశంలో మా అమ్మ లేదని భావోద్వేగానికి గురవుతూ చంటి తెలిపాడు. దీంతో సమావేశంలో పాల్గొన్న వారందరు తన ప్రసంగాన్ని విని చలించిపోయారు.



తన తల్లిని గుర్తు చేస్తూ భావోద్వేగానికి లోనవుతున్న కౌన్సిలర్ చంటి

## పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలి

### -పిఆర్‌టియు మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు

మర్కుక్, జనవరి 27 (ప్రభాతవార్త):సిపిఎస్‌ను రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానం ఓపిఎస్‌ను అమలు చేయాలని పిఆర్‌టియు మర్కుక్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్‌రావు, తుమ్మ కుమార్‌లు డిమాండ్ చేశారు. పిఆర్‌టియు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో మండలకేంద్రం మర్కుక్‌లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేయడంతో పాటు తహసీల్దార్ ఆరీఫాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోపిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కూచిరెడ్డి, రామకృష్ణారెడ్డి, నర్సింలు, షాబుద్దీన్, రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు రజిత, ఉపాధ్యక్షురాలు సరితాదేవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గణేష్, జిల్లా కార్యదర్శి బాలకిషన్, మండల కార్యవర్గ సభ్యులు శ్రీను, భూజాత, మధు, సీనియర్ నాయకులు రమణారావు, సిద్ధయ్య, కనకరావు, వందన, కృష్ణ, స్వామి, బుచ్చయ్య, ఉమారాణి, స్వాతి, జ్యోతి, శైలజ, హేమలత, శకుంతల, గీత, సుజాత, మోతీరామ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

### -సుల్తాన్‌పూర్ జేఎన్టీయూలో ఒప్పంద అధ్యాపకుల నిరసన

**చౌటకూరు, జనవరి 27, ప్రభాతవార్త:** జేఎన్టీయూ యూనివర్సిటీ ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించాకే నోటిఫికేషన్‌కు వెళ్లాలని ఒప్పంద అధ్యాపకులు డిమాండ్ చేస్తూ సోమవారం కళాశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ఒప్పంద అధ్యాపకులు కళాశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో రిటైర్మెంట్ వయసును 65సంవత్సరాలకు పెంచుతామని పేర్కొన్నారని గుర్తు చేశారు. యూనివర్సిటీలనే నమ్ముకుని ఏండ్ల తరబడి పని చేస్తున్న ఒప్పంద అధ్యాపకులపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఉంటే ఆందోళనను తీవ్రతరం చేస్తామని సంఘ నేతలు హెచ్చరించారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో కలిపి 1445 మంది ఒప్పంద అధ్యాపకులు పని చేస్తున్నామని, తమకు ఉద్యోగ భద్రతపై ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని సూచించారు.

## మండల పరిషత్‌కు అధికారుల కేటాయింపు

**చౌటకూరు, జనవరి27, ప్రభాతవార్త:** చౌటకూరు మండల పరిషత్ కార్యాలయానికి అధికారులను, సిబ్బందిని కూటాయిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మండల కేంద్రమైన చౌటకూరులోని పంచాయితీ కార్యాలయంలో మండల పరిషత్ కార్యాలయాన్ని తాత్కాలికంగా (కొత్త భవనం నిర్మించేవారకు) ఏర్పాటు చేసేందుకు అధికారులు ఉపక్రమించారు. సోమవారం ఎంపిడిఓ ఆందన్‌మేరీ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నత్తి దశరథ్‌లు మండల పరిషత్ కార్యాలయ కార్యకలాపాల నిర్వహణకు భవనాన్ని పరిశీలించారు. గ్రామ పంచాయితీ కార్యక్రమాలు గ్రామంలోని పంచాయితీ భవనంలో కొనసాగించాలని నిర్ణయించారు. ఈ నెల 30వ తారీఖు నుంచి మండల పరిషత్ కార్యకలాపాలుసాగేలా మంత్రి దామోదర్ ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారు. మండలానికి అవసరమైన అధికారులను, సిబ్బందిని కేటాయించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు నత్తి దశరథ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సందీప్‌గౌడ్, కారోబార్ జాఫర్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కలాలి రామాగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు వర్కుల రమేష్, నాయకులు సార గోవర్ధన్ ముదిరాజ్, ప్రభాకర్‌రెడ్డి, కౌసర్, చంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**శివ్వంపేట, జనవరి 27 ( ప్రభాతవార్త )** :ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు వైద్యం కోసం ఎంతో మేలు జరుగుతుందని మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు. సోమవారం మండలంలోని మగ్దూంపూర్, కొత్తపేట, బిజిలిపూర్, బిక్య తండా, బోజ్యా తాండ, గ్రామాలకు చెందిన 10 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మాజీ జెడ్పిటిసి పప్పా మహేష్ గుప్తా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్యం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ప్రజలకు సహాయంగా నిలుస్తుందని ఎమ్మెల్యే సునీత రెడ్డి సహకారంతో మండలంలోని మగ్దూంపూర్, కొత్తపేట, బిజిలిపూర్, బిక్య తండా, బోజ్యా తాండ, గ్రామాలకు చెందిన 10 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సోము అశోక్, రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్ద గళ్ళ లక్ష్మీ నరసయ్య, మాజీ వార్డు సభ్యులు బాసంపల్లి పోచ గౌడ్, వంజరి కొండల్, నాయకులు కమలయ్య గారి అర్జున్, కిషన్, విజయ్, గోపాల్, పాల్గొన్నారు

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**మర్కుక్, జనవరి 27 (ప్రభాతవార్త):**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మండలకేంద్రం మర్కుక్‌లో ఎస్ఐ దామోదర్ సోమవారం ఆటో డ్రైవర్లకు, యువకులకు, ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్, సీటు బెల్టు వాడకం, హెల్మెట్, అతివేగం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని సూచించారు. వాహనదారులు రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు.

### మాల, మాదిగ, ఉప కులాల ఆత్మీయ సమ్మేళన కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సునీతా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

కొల్చారం, జనవరి 27 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కొల్చారంలోని బాబా గార్డెన్‌లో ఈ నెల 29న జరిగే మాల, మాదిగ, ఉపకులాల ఆత్మీయ సమ్మేళన కరపత్రాన్ని సోమవారం నర్సాపూర్ శాసన సభ్యులు సునీతా లక్ష్మారెడ్డి, మాజీ శాసన సభ్యులు మదన్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహక అధ్యక్షులు పుర్ర ప్రభాకర్, ఉపాధ్యక్షులు జి. యోహాన్‌లు మాట్లాడుతూ ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు విచ్చేస్తున్నారని వారు తెలిపారు. కావున కొల్చారం మండలంలో ఉన్నటువంటి మాల, మాదిగ, ఉప కులాలు ఈ సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## నిత్యం దైవాన్ని పూజిస్తే సత్ఫలితాలు కలుగుతాయి

**కొల్చారం, జనవరి 27 ప్రభాతవార్త:**

నిత్యం దైవాన్ని పూజిస్తే సత్ఫలితాలు కలుగుతాయని, ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని గురుస్వామి శివప్పగారి శ్రీశైలం అన్నారు. కొల్చారం మండల పరిధిలో తుక్కాపూర్ గ్రామం నుండి శివ స్వాముల ఆధ్వర్యంలో గ్రామ యువకులు, గ్రామ ప్రజలు ఏడుపాయల దుర్గా భవాని ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. దారి పొడవున శివనామ స్మరణ చేస్తూ పాదయాత్రను కొనసాగించారు. ముందుగా గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు. తుక్కాపూర్ నుండి రంగంపేట, వరిగుంతం ,చిన్న ఘనపూర్, పోతం శెట్టిపల్లి చౌరస్తా మీదుగా వెళ్లి మంజీరా నదిలో పుణ్య స్నానాలు ఆచరించి దుర్గా భవానిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శివ స్వాములకు దుర్గా భవాని ఫుడ్ కోట్ యజమాని ఆరే రవీందర్ అల్పాహారాన్ని అందించగా, బీఆర్ఎస్ నాయకులు ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ దొడ్ల ఆంజనేయులు స్వాములకు, గ్రామస్థులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### అమ్మగారి సదానంద రెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డిలకు సన్మానం

**గుమ్మడిదల, జనవరి 27 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన గుమ్మడిదలలో నూతనంగా ఎన్నికైన రైతు సంఘం అధ్యక్షులు అమ్మగారి సదానంద రెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డిలను బీఆర్ఎస్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రైతు సంఘం అధ్యక్షులు అమ్మగారి సదానంద రెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డిలకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారి నాయకత్వంలో రైతు సంఘం, దేవాలయ కమిటీ మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్, మాజీ సర్పంచులు శంకర్, హనుమంత్ రెడ్డి, మొగులయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు, యాదవ్ మోహన్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, ఆకుల సత్యనారాయణ, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, సూర్యనారాయణ, విజేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సత్తయ్య, ప్రవీణ్ రెడ్డి, రాజు, శ్రీనివాస్, రాములు తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### భావితరాల పౌరులను జాగ్రత్తగా కాపాడుకోవాలి

**గుమ్మడిదల, జనవరి 27 ప్రభాతవార్త:**

గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడీ విద్యార్థులకు తన సొంత నిధులను వెచ్చించి కొత్తపల్లి గ్రామ యువకుడు, కాంగ్రెస్ నాయకులు సూరారం మహేష్ విద్యార్థులకు ఏదో రకంగా సహాయం చేయాలనే మంచి ఉద్దేశంతో బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు

# రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని వినతి

**పి ఆర్ టి యు టి ఎస్ నర్సాపూర్ మండల శాఖ**

**నర్సాపూర్ జనవరి 27. ప్రభాతవార్త :**



.రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని. ఆర్డీవో మహిపాల్‌కు వినతి పత్రం ఇస్తున్నపి ఆర్ టి యు టి ఎస్ నాయకులు తదితరులు

కేంద్ర ప్రభుత్వం అమలు చేయ బోతున్న ఏకీకృత పెన్షన్ స్కీమ్ లో రాష్ట్రప్రభుత్వంచేరకుండా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని పి ఆర్ టి యు టి ఎస్ నర్సాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో నర్సాపూర్‌నర్సాపూర్ డివిజన్ అధికారి మహిపాల్, మండల తహసిల్దార్ శ్రీనివాస్ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా పి ఆర్ టి యుటిఎస్ మెదక్ జిల్లా పధాన కార్యదర్శి సామ్యా నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత లేని నేషనల్ పెన్షన్ స్కీం లో భాగంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను 2004 సెప్టెంబర్ 1 నుండి అమలు చేస్తున్నారు. ఉద్యోగులకు భద్రత లేని ఈ సిపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా నిరసనలు ధర్నాలు చేయడం జరిగింది. దీని దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం సోమనాథ్ నేతృత్వంలో కమిటిని ఏర్పాటు చేసి ఉద్యోగస్తులతో, ప్రభుత్వాలతోచర్చించిసిపిఎస్ కు ప్రత్యామ్నాయంగా ఏకీకృత పెన్షన్ స్కీమ్ ను అమలు చేయనుందన్నారు.

ఈ సందర్భంలో రాష్ట్రాలను కూడా ఈ స్కీం ను అమలు చేయమని కోరే అవకాశం ఉందని తెలిపారు. ఈమేరకు సిపిఎస్ విధానంవల్ల ఉద్యోగులకు జరుగుతున్న నష్టాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఇటీవలఅధికారంలోకి వచ్చిన రాజస్థాన్, ఛత్తీస్గడ్ ,జార్ఖండ్ మరియు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో పాతపెన్షన్‌విధానాన్ని పునరుద్ధించడం జరిగిందని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండల పిఆర్‌టియు అధ్యక్షప్రధాన కార్య దర్శులుడి లక్ష్మినారాయణ భీమ్లా, రాష్ట్రఅసోసియేట్ నాయకులు వీరేశం, పండరి, బాలకిషన్, కిరు రాథోడ్, శ్రీకాంత్ గౌడ్ మండల కార్యవర్గ సభ్యులు ఇంతియాజ్, రవికుమార్ మొదలైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్, రియంబర్స్‌మెంట్ లను విడుదల చేయాలని వినతి



ఎంపీ రఘునందన్ రావుకు, ఎమ్మెల్యే సునీతారెడ్డి లకు వినతి పత్రం ఇస్తున్న విద్యార్థులు

**నర్సాపూర్ జనవరి 27, ప్రభాతవార్త :**

పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిఫ్, రియంబర్స్‌మెంట్ లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ నర్సాపూర్ పట్టణంలో నిర్వహించిన పురపాలక సంఘం పాలకవర్గ వీడ్కోలు సమావేశానికి హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు, ఎమ్మెల్యే సునీతారెడ్డి లకు నర్సాపూర్ పట్టణానికి చెందిన విద్యార్థులు ఒక వినతి పత్రం సమర్పించారు. నర్సాపూర్ లోని ఎల్లంకి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులందరూ ఒకేసారి ఈ సమావేశంలోపాల్గొన్న ఎంపీ రఘునందన్ రావుకు ఎమ్మెల్యే సునీతారెడ్డి లకు ఒక వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ రావడంలేదని తెలిపారు. దీంతో పేద విద్యార్థుల కుటుంబాల వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు చదువుకు స్వస్థ చెప్పే అవకాశాలు కనిపిస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఈ మేరకు వెంటనే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ లు విడుదల చేయాలని వారు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

## .రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి దీపిక

**నర్సాపూర్ జనవరి 27. ప్రభాతవార్త** :ఇటీవల కొత్తగాపట్టా దార్ పాస్ బుక్ లు వచ్చిన రైతులు రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలని నర్సాపూర్ మండల వ్యవసాయ అధికారి దీపిక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా పాస్ బుక్ లు వచ్చిన రైతులు ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ బుక్, బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీలు ఎన్‌రోల్‌మెంట్ కాపీ తో పాటు జత చేసి ఈ నెల 30 వరకు గ్రామ వ్యవసాయ విస్తీర్ణాధికారికి అందజేయాలని తెలిపారు. కొత్తగా పాస్ బుక్ లు వచ్చి ఇంత వరకు రైతుబంధుకు నమోదు చేసుకోని రైతులు దరఖాస్తులు చేసుకొని అన్నివివరాలు సైమర్పించాలన్నారు. ఈ మేరకు రైతులు ఈ అవకావాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. అయితే ఇంతకుముందు రైతుబంధు వచ్చిన రైతులు బ్యాంకు తదితర వివరాలు సమర్పించిన అవసరం లేదని వ్యవసాయ అధికారి దీపిక తెలిపారు.

## అత్తెల్లి శ్రీనివాస్‌కు సన్మానం

**గజ్వేల్ టౌన్, జనవరి 27 (ప్రభాతవార్త):**శివగణేష్ యూత్ ఆధ్వర్యంలో 12వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ అభినందన సభను వార్డు ప్రజల సమక్షంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అత్తెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ 12వ వార్డు కౌన్సిలర్‌గా తనకు సేవ చేసుకునే అవకాశం కల్పించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో ఎవరికి ఏ ఆపద వచ్చినా నావంతు సహాయ సహకారాలు అందించానని, వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. అనంతరం వార్డు ప్రజలు అత్తెల్లి శ్రీనివాస్ దంపతులను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుల ప్రాణాలు కాపాడాలి



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

### -నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**కొల్చారం, జనవరి 27 ప్రభాతవార్త:**ప్రమాద బాధితుల ప్రాణాలు కాపాడాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కొల్చారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 108 వాహనాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రమాద బాధితుల ప్రాణాలు కాపాడడానికి ప్రజలు 108కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్, డాక్టర్ హర్ష, మదన్ మోహన్, అటెండర్ పెంటయ్యలు పాల్గొన్నారు. అంతకుముందు కిష్టాపూర్ గ్రామంలో 4 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మాణం చేపట్టనున్న సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి భూమిపూజ చేశారు. కిష్టాపూర్ మాజీ సర్పంచ్ గోదావరి సొంత నిధులతో కిష్టాపూర్ ప్రాథమిక పాఠశాలలో 150 మంది విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్, ప్లేట్లు ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను ఆమె అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, కోనాపూర్ సంతోష్ రావు, గ్యాస్ కృష్ణ, చౌరిగారి చిన్న రాములు, నింగోల చెన్నయ్య, ముత్యంగారి సంతోష్ కుమార్, కృష్ణ, మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, సూరెగారి నరేందర్ రెడ్డి, రవితేజ రెడ్డి, వినోద్ నాయక్, వెంకట్ రెడ్డి, కోనాపూర్ సంతోష్ రావు, షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయాలి

**కొల్చారం, జనవరి 27 ప్రభాతవార్త:** రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారం కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నృత్యాలు చేశారు. వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. సీసీ రోడ్డు నిర్మాణం కోసం కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్, మాజీ జెడ్పీటీసీలు శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, వేమారెడ్డి, బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షులు సంతోష్ రావు, మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, సూరెగారి నరేందర్ రెడ్డి, రవితేజ రెడ్డి, వినోద్ నాయక్, వెంకట్ రెడ్డి, కోనాపూర్ సంతోష్ రావు, షాదుల్లా ు పాల్గొన్నారు

## పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

**వెల్దుర్తి, జనవరి 27 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం అమలు పరచాలనుకున్న యుపిఎస్‌ను వెంటనే వెనక్కి తీసుకొని పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని కోరుతూ పీఆర్టీయూ మాసాయిపేట మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల తహశీల్దార్ జ్ఞానజ్యోతికి మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యుపిఎస్ విధానాన్ని 01 ఏప్రిల్, 2025 నుండి అమలు పరచాలనే గెజిట్‌ను విడుదల చేసిన దృష్ట్యా దీనిని నిరసిస్తూ మన రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా ఏ స్కీమ్ ఇంప్లిమెంట్ చేసుకుంటారో అడిగే అవకాశం ఉన్నందున ఇదివరకే జరిగిన తప్పిదం దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వమైన మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దుచేసి వోపీఎస్‌ను మాత్రమే అమలు పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు హరిరంజన్ శర్మ, మండల అసోసియేట్ అధ్యక్షులు కనకయ్య, జిల్లా కార్యదర్శులు దయాకర్, రవి, మండల మహిళా కార్యదర్శి బాలమణి, మండల మహిళా ప్రతినిధురాలు భాగ్యలక్ష్మీ పాల్గొన్నారు.

## రేజింతల్ పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ



రేజింతల్ జడ్పీహెచ్ఎస్‌కు మైక్ సెట్‌ను అందచేస్తున్న ఉమ నర్సింహారావు దంపతులు

**న్యాల్‌కల్, జనవరి 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రేజింతల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన ఉమ, నర్సింహారావు కులకర్ణిలు11వేల విలువగల మైక్ సెట్‌ను బహు కరించారు. విద్యాప్రమాణాల మెరుగుకు తమవంతు సహకారం అందిస్తామని నర్సింహారావుకులకర్ణి పేర్కొన్నారు. పాఠశాలకు మైక్ సెట్ బహుకరించడం పట్లఉపాధ్యాయులు,విద్యార్థులుఉమనర్సింహారావు కులకర్ణి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు శ్రీనివాస్‌రెడ్డి, బసయ్యస్వామి,పాఠశాలప్రధానోపాధ్యాయులు గురునాథ్, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, జైసింగ్, క్రిష్ణ,సరిత,శ్వేత,విద్యార్థులు పాల్గొన్నారు.

## పోయిన రిజిస్ట్రేషన్ లింక్ డాక్యుమెంట్లు

**సిర్గాపూర్, జనవరి 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్ నుంచి హైద్రాబాద్‌కు బస్సులో ప్రయాణిస్తున్న తరుణంలో భూమి పట్ట రిజిస్ట్రేషన్ లింక్ డాక్యూమెంట్ సర్టిఫికెట్లు మరిచిపోయినట్లు గ్రామానికి చెందిన దేవకతి సునందబాయి పేర్కొన్నారు. హైద్రాబాద్‌కు వెళుతున్న క్రమంలో సర్టిపికెట్లు పోయినట్లు సర్టిఫికెట్లు దొరికిన వారు 7660034046కు సమాచారం అందించాలని దేవకతి సునందబాయి వినతి చేశారు.

## బాచేపల్లిలో ఉచిత వైద్య శిబిరం



**నిజాంపేట్, జనవరి 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బాచేపల్లిలో సోమవారం మమత ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి గ్రామస్థులతోపాటు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని వైద్యపరీక్షలుచేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణి చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామస్థులు తిరుపతిరెడ్డి,పత్తిశ్రీకాంత్,మమతఆసుపత్రిసిబ్బంది పాల్గొన్నారు.

## అర్హత లేని అమ్మాయితో విద్యా బోధన

**కంగ్టి,జనవరి27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చౌకన్‌పల్లి గ్రామంలోని



చౌకన్‌పల్లి పాఠశాలలో అర్హత లేని యువతి విద్యా బోధన చేస్తున్న దృశ్యం

ప్రాథమిక పాఠశాలలో విద్యా ప్రమాణాలు అడుగంటుతున్నా సంబంధిత అధికారులు తమకే పట్టనట్లుగా వ్యవహరిస్తుండటం పట్ల గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామంటున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గ్రామంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుడికి బదులుగా ఎలాంటి అర్హత లేని (విద్యావలంటీరు కాదు) అమ్మాయి విద్యార్థులకు విద్యా బోధన చేస్తున్న విషయం తెలియదా అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇందుకు సంబంధించిపూర్తివివరాల్లోకి వెళితే...మండల పరిధిలోని చౌకన్‌పల్లి గ్రామంలోనిప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులు వినయ్‌కుమార్ విధులకు హాజరు కాక గ్రామానికి చెందిన సంగీతను పాఠశాలలో విద్య బోధన చేసేందుకు 12 మంది విద్యార్థులకు (తనకు బదులుగా) నెలకు 4వేల రూపాయలు అందిస్తూ ప్రయివేటుగా నియమించుకున్నాడు. ప్రభుత్వ నిబంధనలుతుంగలో తొక్కిఅర్హత లేనియువతితో విద్యా బోధన చేయిస్తున్న విషయాన్ని ప్రభాతవార్త కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు యశ్వంత్ దృష్టికి తీసుకుపోగా వలంటీర్‌ను నియమించుకునే అధికారం ఎవరికి లేదని, ప్రయివేటుగా వలంటీర్లు నియమించుకున్న దానిపై విచారం జరిపి తగు చర్యలు తీసుకుంటామని యశ్వంత్ వివరణ ఇచ్చారు. పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగకు తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## బస్వరాజ్ పాటిల్‌ను పరామర్శించిన నరోత్తం



: తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న పిఆర్‌టియూటిఎస్ బాధ్యులు

**న్యాల్‌కల్, జనవరి 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మరియంపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బస్వరాజ్ పాటిల్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందినట్లు తెలుసుకున్న టిఎస్ ఎస్‌సిసిడిసి మాజీ చైర్మన్ వై నరోత్తం సోమవారం బస్వరాజ్ పాటిల్ నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు వై తరుణ్, మాజీ ఉప సర్పంచ్ బాల్‌రాజ్, బస్వరాజ్ హల్లి, చెంగల్ జైపాల్, బూమయ్య, దిలీఫ్ తదితరులు ఉన్నారు.

## యూపిఎస్‌లో రాష్ట్ర ప్రభుత్వం చేరొద్దు

**-తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేసిన పిఆర్‌టియూటిఎస్**

**పుల్‌కల్, జనవరి 27, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం సీపీఎస్‌కు బదులుగా యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యూపీఎస్)లో రాష్ట్ర ప్రభుత్వం చేరవద్దంటూ టీఆర్‌టీయూటీఎస్ నాయకులు కోరారు. పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర కమిటి పిలుపుమేరకు చౌటకూరు మండల యూనియన్ అధ్యక్షులు సీ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఓపీఎస్‌ను అమలు చేస్తామంటూ 2023లో జరిగిన శాసన సభ ఎన్నికలను పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలోహామి చేసిందని,చేసిన‌హామినికాంగ్రెస్‌ప్రభుత్వం నిలబెట్టు కోవాలనిడిమాండ్‌చేశారు. 2004 సెప్టెంబరు నుంచి కొత్తగా నియమితులైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఓపీఎస్ వర్తించకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని వినతి చేశారు. ఇదిలా ఉండగా సోమవారం పీఆర్‌టీయూటీఎస్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను, డైరీని తహసీల్దార్ మన్నె కిరణ్‌కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలోపీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,మాణయ్య,జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్, జిల్లా కార్యదర్శి టి మల్లేశం పాల్గొన్నారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు

**-ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



సంక్షేమ పథకాలను అందచేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మనూర్, జనవరి 27, ప్రభాతవార్త:** అర్హులైనప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలను అందచేస్తామనిఎమ్మెల్యే డాక్టర్‌పట్లోళ్లసంజీవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని దుదగొండ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా) పత్రాలను ఎమ్మెల్యే లబ్దిదారులకు అందచేశారు.ఈసందర్భంగాఎమ్మెల్యేసంజీవరెడ్డిమాట్లాడుతూ10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూం, రేషన్‌కార్డులు ఇవ్వలేదని ఆరోపించారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసి రాష్ట్ర ప్రజలకు చిప్ప చేతికిచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ ఎస్ మూలంగా దారితప్పిన ఆర్థికవ్యవస్థను చక్కదిద్దుకుంటూ 50వేల ఉద్యోగాలను భర్తీ చేసుకున్నామన్నారు.పేదలకు సంక్షేమ పథకాలు అందచేస్తున్నామని, రైతులకు 2లక్షల పంట రుణాలను మాఫీ చేశామన్నారు. గత ప్రభుత్వం విద్య,వైద్యంపై దృష్టిసారించలేదని వాపోయారు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్ర శేఖర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రఘుబాబు, తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపిడిఓ అలివేలుమంగ, నారాయణఖేడ్ అసెంబ్లియూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంపలి సిద్దారెడ్డి, దిగంబర్‌రెడ్డి, రాజు,శ్రీకాంత్‌రెడ్డి, చంద్రకాంత్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు అక్కు శ్రీనివాస్

**హుస్నాబాద్‌రూరల్,జనవరి27,ప్రభాతవార్త**

విరమణ పదవులకే కానీ ప్రజాసేవకు కాదు అని కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ మాజీ పట్టణ అధ్యక్షులు అక్కు శ్రీనివాస్ అన్నారు.ఆదివారంమున్సిపల్ పాలకవర్గం పదవి విరమణ పొందిన నేపథ్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డిలతో పాటు కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులకు ఆయన హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకుని ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరంగా సేవలందించిన విషయాన్ని గుర్తు చేశారు.పదవి విరమణ పొందిన నాయకులు తమ బాద్యతలు మరచిపోకుండా ప్రజలకు వారి సేవలను అందించాలని ఆకాంక్షించారు.

## ఆలయంలో డెకరేషన్‌లకు రూ 2లక్షల 47వేలు

**హుస్నాబాద్‌రూరల్,జనవరి27,ప్రభాతవార్త:**

మండలంలోని పొట్లపల్లిలో గల శ్రీస్వయంభు రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రోజున 2025వ సంవత్సరానికి సంబందించిన టెండర్లు దేవాదాయ శాఖ డివిజన్ పరిశీలకులు విజయలక్ష్మీ,ఆలయ కార్యనిర్వాహణ అధికారి కిషన్‌రావుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వచ్చే మహాశివ రాత్రి రోజున జాతర ఏర్పాట్లలో భాగంగా ఆలయంలో వైట్ పెండర్స్(డెకరేషన్)ల ఏర్పాటుకు రూ 2లక్షల 47వేల రూపాయలతో లంక శేఖర్ టెండర్ దక్కించుకోగా కేటరింగ్ కోసం హుస్నాబాద్‌కు చెందిన జగదీశ్వర్ రూ 118కి , పూల అలంకరణకు 36వేల టెండర్‌ను చెప్యాల శ్రీధర్,విద్యుత్ దీపాలంకరణకు రూ 1లక్ష 22వేలకు గోపగోని రాజు, టెంట్ హౌజ్ సామాగ్రికి రూ 60వేలకు చెప్యాల శ్రీధర్‌లు దక్కించుకోగా పచ్చి,ఎండిన కొబ్బరి ముక్కల హక్కు,వస్త్రాలు పోగు వేసుకునే హక్కును రూ 1లక్ష టెండర్‌తో మద్దెల పర్శరాములు దక్కించుకున్నట్లు వారు వివరించారు. లడ్డు ,పులిహోర టెండర్లకు ఎవరూ ముందుకు రాని కారణంగా వీటికి సంబందించిర టెండర్ వేలాన్ని ఫిబ్రవరి 1వ తేదీన మళ్లీ నిర్వహించనున్నట్లు వివరించారు.

## యువత దేశభక్తితో పాటు క్రమశిక్షణ కలిగివుండాలి

**గజ్వేల్, జనవరి 27 (ప్రభాతవార్త:**యువత దేశభక్తితో పాటు క్రమశిక్షణ కలిగివుండాలని, తల్లిండ్రులు తమ పిల్లలను దేశబక్తులుగా తీర్చిదిద్దడానికి ప్రోత్సహించాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎన్‌సిసి డైరెక్టరేట్ ఉప డైరెక్టర్ జనరల్ కర్నల్ సమీర్‌శర్మ పేర్కొన్నారు. ఆదివారం ములుగు మండలంలోని వంటిమామిడి గ్రామ శివారులో ఉన్న వెరిటాస్ సైనిక్ స్కూల్‌లో జరిగిన గణతంత్రదినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెరిటాస్ సైనిక్ స్కూల్ నిర్వహణ బృందం చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈ వేడుకల్లో ఆకర్షణీయమైన ఎన్‌సిసి పరేడ్, చిన్నారుల నుండి పై తరగతి విద్యార్థుల వరకు నిర్వహించిన రకరకాల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకర్షణీయంగా ఉన్నా యన్నారు. ఈ కార్యక్రమానికిస్కూల్ చైర్మన్, మాజీఆర్మీఅధికారి డాక్టర్ బి.శేషారెడ్డి హాజరై వేడుకను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బి. సందీప్‌రెడ్డి, డీన్ వినోద్‌బంగా, వైస్ ప్రిన్సిపాల్ మానసా చౌదరి, ఎన్‌సిసి ఇన్‌స్ట్రక్టర్ సుబేదార్ మేజర్, పి.వి.రెడ్డి పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ప్రత్యేకాధికారిగా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్



ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్

**గజ్వేల్, జనవరి 27 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ఆదివారంతో ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది. ఇందులో భాగంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ప్రత్యేకాధికారిగా సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్‌ను నియమించడం జరిగింది. కాగా సోమవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో ప్రత్యేకాధికారిగాబాధ్యతలను స్వీకరించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో ప్రత్యేకాధికారిగా తాను బాధ్యతలు స్వీకరించానని, మున్సిపాలిటీలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని తెలిపారు. కాగా ప్రత్యేకాధికారిగా బాధ్యతలను స్వీకరించిన అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్‌కు మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య పూల మొక్కను అందజేయడంతో పాటు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఉన్నారు.

## బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

**-డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి**

**గజ్వేల్, జనవరి 27 (ప్రభాతవార్త):**

పేదల, అణగారిన, అట్టడుగు, ఊరికి దూరంగా ఉన్న వారి బతుకుల బాగు కోసం కొట్లాడిన ఉద్యమ సూర్యుడు గద్దర్‌ను అవమానపర్చిన బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు డిమాండ్ చేశారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గద్దర్ నరపజా ఉద్యమాలకు వెన్నెముఖ అని, గద్దర్‌కు పద్మశ్రీ అవార్డు ఇచ్చినా ఇవ్వకున్నా గద్దర్ ఎప్పుడో పేదల గౌరవాన్ని పొంది లక్షలాది మంది బడుగుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అన్నారు. ప్రజా నాయకుడు గద్దర్ గురించి మాట్లాడే అర్హత బండి సంజయ్‌కి లేదన్నారు. ఇప్పటికైనా గద్దర్‌పై చేసిన అణుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలన్నారు. లేనిపక్షంలో దేశం, రాష్ట్రం మొత్తాన ఉద్యమం కదులుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు నవీన్, కనకయ్య పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**శివ్వంపేట, జనవరి 27 ప్రభాతవార్త :** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పేద కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింత స్వామి అన్నారు. మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన కర్రే లింగం గౌడు కు మంజూరైన 37వేల 5 వందల రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతస్వామి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుతో ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పిల్లి శివకుమార్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు బబ్బురి వెంకటేష్ యాదవ్, నాయకులు చింత మధు,సంద్ర సత్యనారాయణ, పిల్లి కృష్ణ, పిల్లి చంద్రయ్య, గుర్రాల గణేష్, బుర్ర పోచ గౌడ్, శ్రీధర్ గౌడ్, కిషోర్ రెడ్డి, బుర్ర అనిల్ గౌడ్, సంద్ర సుదర్శన్, పిల్లి నర్సింలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృత్తి,వ్యాపార లైసెన్సులు రెన్యూవల్ చేసుకోవాలి

**జోగిపేట,జనవరి 27,ప్రభాతవార్త:** వృత్తి,వ్యాపార లైసెన్సులను వెంటనే రెన్యూవల్ చేసుకోవాలని అందోలు-జోగిపేట మున్సిపల్ కమీషనర్ తిరుపతి సోమవారంనాడు ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో ఈ లైసెన్సులకు సంబంధించి గడువు ముగుస్తుందున గడువులోగా రెన్యూవల్ చేసుకోవాలని ఆయన సూచించారు. అంతేకాకుండా కొత్తగా వృత్తి,వ్యాపారం లైసెన్సులు తీసుకోనివారు కూడా తీసుకోవాలని తెలిపారు. ఈ లైసెన్సులకు సంబంధించి పురపాలక సంఘం టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలు చేసిన సమయంలో లైసెన్సులు లేనివారిపై పురపాలకచట్టం-2019 ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## ఓల్డ్ పెన్షన్ స్కీంను పునరుద్దరించాలి!

**పిఆర్‌టియు ఆధ్వర్యంలో తహశీల్దారుకు మెమోరాండం**

**జోగిపేట,జనవరి 27,ప్రభాతవార్త:** పాత పెన్షన్ స్కీంను పునరుద్ధరించాలంటూ పిఆర్‌టియు అందోలు అర్బన్, రూరల్ శాఖల ఆధ్వర్యంలో సోమవారం నాడు తహశీల్దారుకు మెమోరాండం అందచేశారు. సిపిఎస్‌ను వెంటనే రద్దుచేసి ఉద్యోగ,ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ లందరికీ పాత పెన్షన్ విధానం వర్తించేసేవరకు ఉద్యమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియుఅందోలుఅర్బన్,మండలశాఖలకు చెందిన బాధ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ



పాఠశాలకు పోడియం ను బహుకరిస్తున్న విద్యార్థులు

**హత్నూర జనవరి 27,ప్రభాతవార్త** :76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని హత్నూర ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల పదవతరగతి విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, మండలవిద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాలకు ఉపయోగపడే పోడియంను బహూకరించారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**గజ్వేల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బండారు శ్రీకాంత్‌రావు

**గజ్వేల్, జనవరి 27 (ప్రభాతవార్త):**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా నాలుగు పథకాలు అమలు చేయడం జరిగిందని టిపిసిసి రాష్ట్ర అధికారప్రతినిధిబండారు శ్రీకాంత్‌రావు పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమ్మన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, అప్పటి బిఆర్ఎస్‌ప్రభుత్వం నియంత పాలన కొనసాగించిందన్నారు. గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు. ఒక నియంతలా వ్యవహరిస్తూ ఎవరిని పట్టించుకోకుండా కెసిఆర్ కుటుంబం మొత్తం దోచుకుతిన్నదన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. త్వరలో రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాలోకి నగదు జమ చేయనున్నట్లు తెలిపారు.

రైతులు రాజుగా ఉండాలన్న ఉద్దేశ్యంతో అధికారంలోకి వచ్చిన రెండు నెలలలోపే రైతు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్‌రెడ్డిది అన్నారు. దేశ చరిత్రలో ఎక్కడ లేనివిధంగా ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేయడం చరిత్ర సృష్టించబోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని, ప్రతి కార్యకర్తను పార్టీ అధిష్ఠానం గుర్తిస్తుందన్నారు. గజ్వేల్ పట్టణంలో ఏ సమస్య వచ్చినా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉండి వారి సమస్య తీరుస్తామని హామీ ఇచ్చారు. ఎవరికి భయపడకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త నడుం బిగించాలన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, టిపిసిసి నాయకులు గోపాల్‌రావు, విజయ్‌కుమార్, సిహెచ్.వెంకట్రాంరెడ్డి, రాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన ప్రధాన కార్యదర్శి ఫారుఖ్ జానీ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్త, క్యాసారం బాబా, బంగారురెడ్డి, హన్మంతరెడ్డి ు పాల్గొన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డిప్యూటీ తహసీల్దార్



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్

**నారాయణఖేడ్ టౌన్, జనవరి 27, ప్రభాతవార్త:** ఎలక్షన్ కంప్యూటర్ ఆపరేటర్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సోమవారం డిప్యూటీ తహసీల్దార్ రాజు పాటిల్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా నాయకులు చిరంజీవి, ఎలక్షన్ కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్, పైపాల్ మాణిక్ నాయక్, కిషన్, నదీమ్, ధరణి ఆపరేటర్ రాజు, మీ సేవా ఆపరేటర్ కృష్ణ, ఏఐటియుసి నాయకులు అశోక్ పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన వైస్‌చైర్మన్



సిసి రోడ్డు నిర్మాణం పనులను పరిశీలిస్తున్న వైస్ చైర్మన్ దారం శంకర్

**నారాయణఖేడ్ టౌన్,జనవరి27, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలోని 4,9వ వార్డులలో వివేకానంద స్కూల్ సమీపంలో కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సేట్ సోమవారం కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి సహకారంతో మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నామనాని దారం శంకర్ సేట్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజేష్ చౌహాన్, ఉబ్ది హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు కూలీలను దగా చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

**విలేఖరులతో బిఆర్ఎస్ నాయకులు**



: విలేఖరులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**జహీరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని రైతు కూలీలను పరిగణగలోకి తీసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కూలీలను దగా చేస్తోందని బిఆర్ఎస్ పట్టణ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయ భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12వేల రూపాయల ఇచ్చేందుకు పథకం రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణంలోని వ్యవసాయ కూలీలను విస్మరించడం తగదని ఆందోళన వ్యక్తం చేశారు. జహీరాబాద్ మున్సిపాలిటీల విలీనం అయిన రంజోల్, పస్తాపూర్, అల్లిపూర్ చిన్న హైద్రాబాద్, హోతి గ్రామాల్లో 1280 మంది రైతు కూలీలు ఉపాధి హామి పథకంలో పని చేసి ఉన్నారని గుర్తు చేశారు. పాత మున్సిపాలిటీలో 1500 మంది వ్యవసాయ భూమిలేని కూలీలు ఉన్నారని, పట్టణానికి పరిసరాల్లోని గ్రామాలకు చేరుకుని వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటున్నారన్నారు. వ్యవసాయ భూమి లేని ప్రతి ఒక్క వ్యవసాయ కూలికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందచేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు నామా రవికిరణ్, మాజీ పట్టణ అధ్యక్షులు మహ్మద యాకూబ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, నాయకులు సత్యం ముదిరాజ్, వెంకటేశం గుప్తా, టేక్మాల్ గణేష్, నరసింహారెడ్డి,కల్లెంచంద్రయ్య,చిన్నమర్రిఅశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి



**హుస్నాబాద్‌టౌన్,జనవరి27,ప్రభాతవార్త**చీకటిని తొలగించి ప్రపంచానికి వెలుగును అందిచిన గొప్ప వ్యక్తి థామస్ అల్వా ఎడిసన్ అని సిద్దిపేట జిల్లా లైబ్రరీ చైర్మెన్ కేడం లింగమూర్తి అన్నారు.సోమవారం థామస్ బల్బ్‌ను కనిపెట్టిన రోజు సందర్భంగా జాతీయ ఎలక్ట్రిషన్స్ దే వేడుకలను పట్టణ కేంద్రంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లింగమూర్తి మాట్లాడుతూ వందల సంవత్సరాల క్రితం బల్బును థామస్ కనిపెట్టిన ఈరోజును ఎలక్ట్రిసిటీదినోత్సవంగానిర్వహించుకుని ఆయనను జ్ఞాపకం చేసుకోవడం సంతోషకరమైన విషయమన్నారు.ఈ సందర్భంగా థామస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ ఎలక్రికల్ టెక్నీషియన్ సంఘం గౌరవ అధ్యక్షులు బొలిశెట్టి శివయ్య,సంఘంఅధ్యక్షులుదప్పురాజలింగం,ఉపాధ్యక్షులు సంపత్‌రాంరెడ్డి,ప్రధానకార్యదర్శిసావు శ్రీనివాస్,సహాయకార్యదర్శికోతి శ్రీనివాస్, కోశాధికారిఎండిబాబా,సలహాదారులు ఆంజనేయులుతో పాటు ఉన్నారు.

## యువత స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలి



మాట్లాడుతున్న లవన్‌కుమార్

**హుస్నాబాద్‌టౌన్,జనవరి27,ప్రభాతవార్త:**యువత స్వతంత్ర్య సమరయోదులను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలనిఎబివిపి రాష్ట్ర సంఘటనకార్యదర్శి లవన్‌కుమార్అన్నారు. సోమవారం రోజున సుభాష్ చంద్రబోస్‌జన్మదినవేడుకలనుపురస్కరించుకుని హుస్నాబాద్‌లో ఎబివిపి ఆధ్వర్యంలో ఖేలో భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## తూంకుంట నర్సారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత

**వర్గల్, జనవరి 27 (ప్రభాతవార్త):**వర్గల్ మండలకేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ విద్యాసరస్వతి అమ్మవారి దేవాలయంలో ఫిబ్రవరి 3వ తేదీన జరిగే వసంత పంచమి (శ్రీపంచమి) మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను సోమవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డికి ఆలయ నిర్వాహకులు అందజేశారు. వసంత పంచమి వేడుకల్లో పాల్గొనాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు నిర్వాహకులు తెలిపారు